## వాట్సాప్‌లో కొత్త మోసం.. 'ఘోస్ట్ పేయిరింగ్'తో జాగ్రత్త!

టెక్నాలజీ పెరుగుతున్న వేళ.. రోజుకో కొత్త స్కామ్ పుట్టుకొస్తోంది. ఇప్పుడు తాజాగా 'ఘోస్ట్‌పెయిరింగ్' పేరుతో వాట్సాప్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. దీని గురించి పూర్తి వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

ఘోస్ట్‌పెయిరింగ్ స్కామ్

వాట్సప్‌లోని డివైజ్ లింక్ ఫీచర్ ద్వారా.. ఓటీపీ, పాస్‌వర్డ్స్, వెరిఫికేషన్స్ వంటి వివరాలతో సంబంధం లేకుండానే స్కామర్లు.. యూజర్స్ ఖాతాల్లోకి చొరబడతున్నారు. దీనినే టెక్ నిపుణులు ఘోస్ట్‌పెయిరింగ్ అంటున్నారు.

ఘోస్ట్‌పెయిరింగ్ స్కామ్ ఇలా..

సోషల్ ఇంజినీరింగ్ ద్వారా.. సైబర్ నేరగాళ్లు ఘోస్ట్‌పెయిరింగ్ మోసాలకు పాల్పడుతున్నారు.

www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

సోమవారం 22 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 169 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-



## కామనర్ కాదు

# కింగ్ కల్యాణ్!

- కలిసొచ్చిన "జై జవాన్" నినాదం!!
- బిగ్ బాస్ సీజన్-9 విన్నర్ కల్యాణ్ పడాల
- ప్రైజ్ మనీతో పాటు కారు కూడా సొంతం
- చరిత్ర సృష్టించిన కల్యాణ్
- రన్నరప్‌గా నిలిచిన తనూజ
- రూ. 15 లక్షలు తీసుకుని పోటీ నుంచి తప్పుకున్న డెమోన్ పవన్
- ఫైనల్‌లో ఐదో స్థానంలో సంజన, నాలుగో స్థానంలో ఇమ్మాన్యుయేల్
- విజేతకు రూ. 35 లక్షల ప్రైజ్‌మనీ, ట్రోఫీ అందజేత

తప్పులు చేయని మనిషంటూ ఉండడు. కానీ ఆ తప్పులు తెలుసుకుని సరిదిద్దుకున్నవాడే జీవితంలో ముందుకు వెళ్తాడు. బిగ్‌బాస్ షోలోనూ ఇదే వర్తిస్తుంది. అగ్నిపరీక్షలో కల్యాణ్ దూకుడు, అతడిలోని కసి చూసి.. ఇలాంటి కంటెస్టెంట్ కదా బిగ్‌బాస్‌కు కావాల్సింది అనుకునేలా చేశాడు. అతడి ఆట, మాట తీరు చూసి విన్నర్ మెటీరియల్ అని ముందుగానే ఫిక్సయిపోయారు. తెలుగు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న రియాలిటీ షో బిగ్‌బాస్ సీజన్ 9 ముగిసింది. ఎన్నో నాటకీయ పరిణామాలు, ఉత్కంఠభరిత క్షణాల మధ్య జరిగిన గ్రాండ్ ఫినాలేలో కల్యాణ్ పడాల విజేతగా నిలిచారు. హోస్ట్ అక్కినేని నాగార్జున చేతుల మీదుగా ఆయన ట్రోఫీతో పాటు రూ. 35 లక్షల ప్రైజ్‌మనీ అందుకున్నారు. తనూజ రన్నరప్‌గా నిలిచారు. కల్యాణ్ కు విన్నర్ చెక్ తో పాటు బ్రాండ్ న్యూ మారుతి సుజుకి విక్టోరిస్ కారు, 'రాఫ్' నుంచి రూ.5 లక్షల చెక్ కూడా లభించడం విశేషం.





## కృష్ణా, గోదావరి జలాలపై

# చర్చకు సిద్ధం



- తెలంగాణకు ద్రోహం చేసింది కేసీఆరే
- కేసీఆర్ హయాంలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయలేదు
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఆయనే దెబ్బ తీశారు
- కేసీఆర్ వస్తే ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను చూపిస్తాం
- కృష్ణా జలాల్లో 36 శాతం వాటా అంగీకరించింది కేసీఆర్ మాత్రమే
- 71 శాతం వాటా కోసం తాము పోరాడుతున్నాం
- కేసీఆర్ ఇప్పటికైనా బయటికొచ్చారు... సంతోషం!
- అసెంబ్లీలో చర్చకు రావాలంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్ ఆహ్వానం
- నీటి వాటాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు ద్రోహం చేశారు
- కృష్ణా, గోదావరి జలాల వాటాపై అసెంబ్లీలో చర్చిద్దామని ప్రతిపాదన

హైదరాబాద్

కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. జనవరి 2వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నామని, కృష్ణా జాలాలపై ఒక రోజు, గోదావరి జలాలపై మరో రోజు చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈరోజు( ఆదివారం, డిసంబర్ 21 వ తేదీ) కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ స్పందించారు. ల మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. తెలంగాణకు ద్రోహం చేసింది కేసీఆరేనన్నారు. కేసీఆర్ హయాంలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయలేదని, తెలంగాణ - మిగతా3లో




## రాష్ట్రపతి నిలయంలో

# 'ఎట్ హొం'

- హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి
- శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఎట్ హొం'
- సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో తేనీటి విందు
- పలువురు రాజకీయ, పౌర ప్రముఖులకు రాష్ట్రపతి ఆతిథ్యం

## ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది



- కన్హా శాంతివనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం
- ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి శ్రీధర్‌బాబు
- మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలి

హైదరాబాద్

భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుందని తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలని సూచనలు చేశారు. రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం 2025 కార్యక్రమాన్ని - మిగతా3లో

## కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది

# ఏమైనా ఉందా?



- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
- కేంద్రంలోని బీజేపీ 12 ఏళ్ల పాలనపై రాష్ట్రంలోని మా రెండేళ్ల పాలనై చర్చకు సిద్ధమా?
- రాష్ట్ర అభివృద్ధికి కిషన్‌రెడ్డి మోకాలు అడ్డుతున్నారు
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణలను కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు
- కేసీఆర్, హరీష్ చేసిన తప్పిదాల వల్లే నదీజాలల సమస్యలు వచ్చాయి
- కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమే..

హైదరాబాద్

కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా? అని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ 12 ఏళ్ల పాలనపై రాష్ట్రంలోని మా రెండేళ్ల పాలనై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. రాష్ట్ర అభివృద్ధికి కిషన్‌రెడ్డి మోకాలు అడ్డుతున్నారని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణలను కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని మహేష్‌గౌడ్ మండిపడ్డారు. తాము ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలను నెరవేర్చామన్నారు మహేష్‌గౌడ్. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనన్నారు - మిగతా3లో




## బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

- 'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది'
- "కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది
- అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి
- ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు
- అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది

## రెండేళ్లు ఆగాం...

# ఇక ఆగేది లేదు

- సుదీర్ఘకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్
- సమైక్య పాలనలో అత్యంత వివక్షకు గురైన జిల్లా.. మహబూబ్‌నగర్ జిల్లా
- ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని హెచ్చరిక
- భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు
- నీ ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి.. రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్
- ప్రజలు ఎక్కడ చూసినా బీఆర్ఎస్ రావాలని కోరుకుంటున్నారు
- పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామగ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతాం

హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటే తెలంగాణ పాలిట పెను శాపంగా మారిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ముఖ్యంగా సమైక్య పాలనలో మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమైక్య అంధ్రప్రదేశ్‌లో అత్యంత వివక్షకు గురైన జిల్లా పాత మహబూబ్‌నగర్ జిల్లా అని తెలిపారు. ' కృష్ణా జిల్లా ప్రవేశించేదే మహబూబ్‌నగర్ జిల్లా. 300 కి.మీ. కంటే ఎక్కువ - మిగతా3లో



# ‘పంచాయతీ చట్టాలు అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా ఉండాలి’

అఖిల భారత పంచాయత్ పరిషత్ 18 వ జాతీయ మహాసభల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో గదగ్ మహాత్మా గాంధీ రూరల్ డెవలప్మెంట్ & పంచాయతీ డెవలప్మెంట్ యూనివర్సిటీ లో జరిగిన సభలో అఖిల భారత పంచాయతీ పరిషత్ జనరల్ సెక్రటరీ, ఆంధ్ర ప్రదేశ్-సూత్రా అధ్యక్షులు వీ. చిదంబర రెడ్డి ప్రసంగిస్తూ...స్థానిక సంస్థల అవశ్యకతను, సర్పంచుల విధులు, నిధులు, విడుదల పై చర్చించి 2011 సెన్సెస్ ప్రకారం కేంద్ర నిధులు గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తున్నారని, అప్పటి జనాభా అవసరాలకు, ఇప్పటి 2025. జనాభా అవసరాలకు సరిపడా సదుపాయాలకు 4 రెట్లు పెరిగినది కావున గ్రాంట్ 4 రెట్లు పెంచవలసిన అవసరం ఉందని, ఇండియా 1 అని నాయకులు మాటలు చెప్తున్నారని, దేశం అంతా పంచాయతీ చట్టాలు ఒకే రకంగా ఉండాలని, అయితే ఒకో రాష్ట్రం లో ఒక విధంగా అమలు చేస్తున్నారని, కేరళ రాష్ట్రంలో మాత్రమే సర్పంచుల విధులు చాలా బాగున్నాయని, గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉద్యోగులు, వారి జీతాలు, పని తీరు సర్పంచుల ఆదేశాలు మేరకే జరుగుతాయని.గ్రామాలకు మీూా,వీూ నిధులు వినియోగించాలి అంటే గ్రామ సభ, సర్వ సభ్య సమావేశం లో



పంచాయతీ రిజల్యూషన్ ద్వారా అధికారులు నడుచుకుంటారు. స్థానిక సంస్థలలో (సర్పంచి /ఎంపిటిసి/కౌన్సిలర్/ జడ్పీటీసీ/కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు కనీస విద్యార్థత ఉండేలా చట్టం తేవాలని, గౌరవ వేతనం దేశం మొత్తం ఒకే విధంగా ఉండాలని,మీూా,వీూ,మీూజ లకు పింఛను రిటైర్డ్ అయినాక స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇచ్చే చట్ట సవరణ చేయాలని , గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి గౌ.శ్రీ:సూ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతి గ్రామంలో సచివాలయం, హాస్పిటల్, రైతు భరోసా,గ్రంథాలయం, డైరీల సముదాయాలు ఏర్పాటు చేసి దాదాపు ప్రతి గ్రామంలో 11 నుంచి 13 మంది ఉద్యోగులు పని చేసేలా చేశారు. ప్రతి రోజూ ఈ సముదాయాలకు వందల సంఖ్యలో ప్రజలు తమ అవసర నిమిత్తం వందలాదిగా వచ్చేవారు. ప్రభుత్వం మార్పు వల్ల, ఇప్పటి ప్రభుత్వశీ ఉద్యోగులను కుదించి మరీ అన్యాయంగా ఒకరో, ఇద్దరో వస్తున్నారు. ప్రజలకు చాలా ఇబ్బంది ఉంటుందని, ఉద్యోగులను నియామకం చేయాలని. పై విషయాల పై కమిటీ చర్చించి.. కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి గారి దృష్టి కి మరియు ప్రధాన మంత్రి గారిని మనం కలవాల్సిన అవసరం ఉందని అఖిల భారత పంచాయత్ పరిషద్ అధ్యక్షులు, మాజీ యూనియన్ మినిస్టర్ శ్రీ సుభోద్ కాంత్ సహాయి గారిని కోరగా.. సభలో అందరూ సహకారం అందిస్తామని చెప్పారు

# బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లా దేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ‘ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్‘ 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. “అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్




చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి.“

**‘ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది‘**

“కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది.“ అని నరేంద్ర మోదీ అన్నారు.

**అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు**

అంతకుముందు అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. పశ్చిమ బొరగావ్‌లో స్వాహిద్ స్మారకాన్ని సందర్శించిన మోదీ, అసోం ఉద్యమంలో అమరులైన 860 మందికి నివాళులు అర్పించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అమరుల వివరాలను ప్రధానికి వివరించారు. అంతకుముందు బ్రహ్మపుత్ర నదిలో క్రూయిజ్‌లో మోదీ ప్రయాణించారు. క్రూయిజ్‌లోనే ‘పరీక్షా పే చర్చ‘లో భాగంగా ప్రతిభావంతులైన 25 మంది విద్యార్థులతో ఆయన ముచ్చటించారు.

# ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ రహస్య భేటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. డిసెంబరు 15న దిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దీంతో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం(2026) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో పీకే, ప్రియాంకాగాంధీ రహస్య సమావేశం లోతుపాతులపై ఓ లుక్ వేద్దాం.

**పీకేతో భేటీపై ప్రియాంక ఏం చెప్పారు?**

తాజాగా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిషోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించింది. దీనికి ప్రియాంక బదులిస్తూ.. “ఇది కూడా ఒక ప్రశ్నేనా?” అన్నారు. “కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?” అని ప్రియాంక పేర్కొన్నారు.

**ప్రియాంక నాయకత్వ పటిమపై పీకే అభిప్రాయమేంటి ?**

ప్రియాంకా గాంధీని పీకే ఎందుకు కలిశారు అనేది తెలుసుకునే ముందు, ఆమె నాయకత్వ పటిమపై పీకేకు ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలను మనం తెలుసుకోవాలి. ప్రియాంక రాజకీయంగా ప్రతిభావంతురాలు అని గతంలో చాలాసార్లు పీకే కొనియాడారు. రాహుల్ గాంధీతో పోలిస్తే ప్రియాంకాగాంధీతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారు. సోనియా దిశానిర్దేశంలో రాహుల్, ప్రియాంక ముందుకు సాగుతున్నారు.

**ప్రియాంకను పీకే ఎందుకు కలిశారు?**

ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఈనేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయ పరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.

**ఆ పోరాటాన్ని బలోపేతం చేయడమే మా టార్గెట్ : జన్ సురాజ్**

ప్రియాంకా గాంధీతో పీకే భేటీకి సంబంధించిన వివరాల గురించి జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని ‘ఈటీవీ భారత్’ పలు ప్రశ్నలు అడిగింది. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే ప్రియాంకా గాంధీ, మమతా బెనర్జీ లాంటి నేతలను పీకే కలుస్తున్నారని తెలిపారు. బిహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి పేర్కొన్నారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది వేచి చూడాలి.

**జనవరి 15లోగా పీకే కీలక నిర్ణయం**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పాట్నాకు తిరిగి చేరుకున్నారు. ఆయన జనవరి 15 తర్వాత రాష్ట్రంలో మళ్లీ పాదయాత్రను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. బిహార్‌లోని ప్రతీ బ్లాక్‌ను కవర్ చేస్తూ ఈ యాత్ర ఉంటుందని జన్ సురాజ్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దేశంలోని ఇతర రాష్ట్రాలకు పార్టీని ఇప్పుడే విస్తరించాలా వద్దా అనే దానిపైనా జనవరి 15 కంటే పీకే ఒక నిర్ణయాన్ని తీసుకుంటారని తెలుస్తోంది.

**తగిన సమయం వచ్చాకే ఇతర రాష్ట్రాలకు జన్ సురాజ్**

“జన్ సురాజ్ పార్టీని దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరింప చేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. చాలా రాష్ట్రాల వాళ్లు ఈవిషయంపై పీకేకు విన్నపాలు చేశారు. కానీ ఆ విషయంలో మేం తొందరపడం. తొలుత మా ఫోకస్ మొత్తం బిహార్ రాష్ట్రంపైనే ఉంటుంది. తగిన సమయం వచ్చినప్పుడే బిహార్ అవతల జన్ సురాజ్ పార్టీని విస్తరిస్తాం. ఇటీవలే బిహార్ ఎన్నికల్లో మా పార్టీ ఓటమికి గల కారణాలను తెలుసుకుంటున్నాం. వాటిని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణను రెడీ చేసుకుంటాం. మేం మా అసెంబ్లీ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించాం. కనీసం రెండున్నర నెలల ముందే అభ్యర్థులను మేం ప్రకటించి ఉంటే, పరిస్థితి భిన్నంగా ఉండేది. మా పార్టీ ఇప్పుడు బిహార్‌లో బ్లాక్ స్థాయిలో బలంగా ఉంది. జన్ సురాజ్ పార్టీకి ఓట్లు వేస్తే ఆర్‌జేడీ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందనే భయాన్ని ఎన్నికల టైంలో వ్యాపింపజేశారు. ఇది మా పార్టీకి ప్రతికూలించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి సరిగ్గా కొన్ని రోజుల ముందు కోట్లాది మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10వేలను నీతీశ్ సర్కారు జమచేసింది. తద్వారా ప్రజలను ప్రలోభపెట్టింది. దీనిపై మేం హైకోర్టు,సుప్రీంకోర్టులలో రిట్ పిటిషన్ దాఖలు చేయబోతున్నాం“ అని జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతి తెలిపారు.


**పీకే, కాంగ్రెస్ మధ్య గ్యాప్ పెంచిన ‘2022‘**

ప్రశాంత్ కిశోర్ రాజకీయ వ్యూహకర్తగా చాలా ఫేమస్ అయ్యారు. ఆయన సలహాలు పొందిన చాలా ప్రాంతీయ పార్టీలు ఆశించిన ఫలితాలను సాధించాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఆయన ఐడియాలు కలిసి రాలేదు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీలతో పీకే ఏర్పాటు చేయించిన కూటమి సక్సెస్ కాలేకపోయింది. అయినప్పటికీ విపక్ష కూటమిలోని అన్ని పార్టీలతో పీకేకు మంచి సంబంధాలే ఉండేవి. ఈక్రమంలో 2021 సంవత్సరంలో కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశమైన పీకే, మొత్తం పార్టీని పునర్ వ్యవస్థీకరణ చేస్తేనే భవిష్యత్ ఎన్నికల్లో గెలవడం సాధ్యమవుతుందని ప్రతిపాదించారు. అనంతరం పలుమార్లు కాంగ్రెస్ అగ్రనేతలతో దీనిపై ఆయన చర్చించారు. చివరకు 2022 ఏప్రిల్‌లో కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను ప్రియాంకాగాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో సోనియాగాంధీకి పీకే సమర్పించారు. అవసరమైతే తాను కూడా కాంగ్రెస్‌లో చేరుతానని అప్పట్లో పీకే ప్రతిపాదించారు. కానీ కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను సోనియా తిరస్కరించారు. ఈవిధంగా పీకే, కాంగ్రెస్ పార్టీ మధ్య గ్యాప్ ఏర్పడిందని అప్పట్లో మీడియాలో కథనాలు వచ్చాయి.

**పీకే టార్గెట్స్ ఇవేనా ?**

ఈనేపథ్యంలో 2026లో జరగబోయే నాలుగు కీలకమైన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యేక ఫోకస్‌తో పీకే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈవిషయంలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలనే ఆసక్తితో ఆయన ఉన్నారు. ఇందుకోసం ప్రియాంకాగాంధీ ద్వారా మార్గాన్ని సుగమం చేసుకునే ప్రయత్నంలో పీకే ఉన్నట్లు సమాచారం. భవిష్యత్తులో బిహార్‌లో విపక్ష ఇండియా కూటమితో కలిసి బీజేపీపై రాజకీయ పోరాటం చేయాలనే ఆలోచన కూడా పీకేకు ఉందని అంటున్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఎటువంటి రాజకీయ అజెండా లేదని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన సంఘ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారని ఇది చాలా తప్పని మోహన్ భగవత్ హెచ్చరించారు. ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి కేంద్రంలో అధికారం ఏర్పాటు చేయడంతో పాటు చాలా రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. అయితే చాలా మంది బీజేపీకి బ్యాక్‌గ్రౌండ్‌లో ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుందంటుంటారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ రెండింటి భావజాలాలు దాదాపు ఒకటే అని అంటుంటారు. అయితే ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు. స్వయంసేవక్ సంఘ్ భావనలను సంకుచిత భావజాలంతో చూడడం చాలా తప్పని మోహన్ భగవత్ అన్నారు. “చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు. ఆర్‌ఎస్‌ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు. కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్‌ఎస్‌ఎస్ పనిచేస్తుంది“. అని ఆయన తెలిపారు. సంఘ్ ప్రజలను ఉన్నతమైన వ్యక్తులుగా మారేలా చేస్తోందని వారిలో నైతిక విలువలు పెంపోందించేలా శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. తద్వారా వారు భారతదేశ గౌరవాన్ని పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు. సంఘ్ కార్యకలాపాలన్ని దేశం బాగు కోసం హిందు సమాజ రక్షణ కోసం ఉంటాయి. అయితే చాలా మంది సంఘ్‌ను ముస్లిం వ్యతిరేకిగా భావిస్తారని కాని అది అవాస్తవమని తెలిపారు. భారత్ మరోసారి విశ్వగురుగా మారుతుందని ఆ విధంగా సమాజాన్ని రూపొందించడం ఆర్‌ఎస్‌ఎస్ బాధ్యతని మోహన్ భగవత్ పేర్కొన్నారు.

## వీజీ జీ రామ్‌జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. కనుమరుగైన గాంధీ పేరు..!



మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీ గ్రామ్ బిల్లు 2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నరేంద్ర మోడీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లుపై ఆదివారం ముర్ము సంతకం చేశారు. దాంతో.. దాంతో.. దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీనరేగా చట్టం కనుమరుగవ్వనుంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పలు సంస్కరణలకు రూపమిస్తున్న మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. అయితే.. మోడీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరున తొలగించాలనే ఉద్దేశంతో కొత్త చట్టంతో వస్తోంది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది ప్రభుత్వం. ఆదివారం ఆ బిల్లుపై ప్రెసిడెంట్ సంతకం చేశారు. ఈ కొత్త స్కీమ్‌లో పని దినాలతో పాటు వేతనం కూడా పెంచిన విషయం తెలిసిందే. ఇదివరకూ 100 రోజులున్న పని దినాలను 125కు, కనీస వేతనాన్ని కూడా రూ.240కి పెంచారు. అలానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల్లోనూ కీలక మార్పులు చేశారు. ఇంతకుముందు హిమాలయ పర్వత ప్రాంత రాష్ట్రాల్లో ఈ వాటా 90:10గా ఇతర రాష్ట్రాల్లో 75:25గా ఉండేది. ఇకనుంచి కేంద్ర, రాష్ట్రాలు ఖర్చులను 60:40 శాతంలో భరించనున్నాయి.

## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

సౌతాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్ లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. జొహన్నెస్‌బర్గ్ శివారులోని ఓ టౌన్‌షిప్‌లో ఈరోజు ఉదయం ఓ బార్ ముందు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వారు తొమ్మిది మంది చనిపోయారు. మరో పది మందికి గాయాలయ్యాయి. దుండగులు రెండు కార్లలో అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. తొలుత ఈ ఘటనలో పదిమంది చనిపోయారని ప్రకటించారు. ఆ తర్వాత మృతులు తొమ్మిది మంది అని స్పష్టత ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, అప్పటికే దుండగులు పారిపోయారని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. కాల్పులు జరిగిన ఏరియా చుట్టుపక్కల బంగారు గనులు ఉన్నాయని, అక్కడ కార్మికులే ఎక్కువగా ఉంటారని పోలీసులు వివరించారు. కాగా, ఈ నెలలో దక్షిణాఫ్రికాలో ఇది రెండో సామూహిక కాల్పుల ఘటన. డిసెంబరు 6న ప్రిటోరియా సమీపంలో జరిగిన కాల్పుల్లో మూడేళ్ల చిన్నారిసహా 10 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు..



భోపాల్: మధ్యప్రదేశ్ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను ఇది మించిపోయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న అప్పులపై ఆ రాష్ట్ర మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భోపాల్‌లోని కుషాభావు ఠాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్తర, మధ్య రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశం జరిగింది. కాగా, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి కైలాష్ విజయవర్గియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను అప్పులు మించిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించిందని మంత్రి కైలాష్ విజయవర్గియా అంగీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాంతాల అభివృద్ధికి నగరాలు బాధ్యత వహించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అమృత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలకు కేంద్ర సహాయం మరింత అవసరమని అన్నారు.

# కామనర్ కాదు కింగ్ కల్యాణ్!

తెలుగు బిగ్‌బాస్ 9వ సీజన్ ముగిసింది. 105 రోజుల యుద్ధానికి తెర పడింది. నేడు (డిసెంబర్ 21న) జరిగిన గ్రాండ్ ఫినాలేలో సంజనా ఐదో స్థానంలో, ఇమ్మాన్యుయేల్ నాలుగో స్థానంలో నిలవగా పవన్ సెకండ్ రన్నరప్‌గా నిలిచాడు. తనూజపై కామనర్ పవన్ కల్యాణ్ పడాల గెలిచాడు. బిగ్‌బాస్ షోలో అడుగుపెడ్తే చాలనుకున్న స్టేజీ నుంచి సీజన్ ట్రోఫీని ముద్దాడే స్థాయికి ఎదిగాడు. సామాన్యుడు తల్చుకుంటే జరనిదంటూ ఏమీ ఉండదని నిరూపించాడు. అతడి సంకల్ప బలానికి, ప్రేక్షకుల అభిమాన బలం తోడైంది. ఫలితంగా విజేతగా నిల్చాడు. సెలబ్రిటీ తనూజను ఓడించి మరీ విజయ పతాకం ఎగరవేశాడు. అతడి గెలుపును సామాన్యులందరూ తమ విజయంగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. తొలిసారి తెలుగు బిగ్‌బాస్ ట్రోఫీని అందుకున్న సామాన్యుడిగా చరిత్రకెక్కాడు.

**రెమ్యునరేషన్ ఎంత?**

సామాన్యులందరికీ ఒకటే రెమ్యునరేషన్ ఫిక్స్ చేసింది బిగ్‌బాస్ టీమ్. అలా అందరిలాగే కల్యాణ్‌కు సైతం ప్రతి వారానికి రూ.70,000 అందాయి. పదిహేను వారాలకుగానూ రూ.10.50 లక్షలు సంపాదించాడు. ట్రోఫీతోపాటు రూ.50 లక్షలు కూడా కైవసం చేసుకునేవాడే! కానీ, పవన్ రూ.15 లక్షల సూట్‌కేస్ తీసుకోవడంతో మిగిలిన రూ.35 లక్షలు తన సొంతం చేసుకున్నాడు. రాఫ్ టైల్స్ వారు మరో రూ.5 లక్షలు గిఫ్టిచ్చారు. అలా మొత్తంగా రూ.50 లక్షలకుపైగా సంపాదించాడు. డబ్బుతో పాటు మారుతి సుజుకికి చెందిన విక్టోరిస్ కారును సైతం తన సొంతం చేసుకున్నాడు. ఆరు వేరియంట్లలో లభించే ఈ కారు విలువ రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల మధ్య ఉంది.

**అంతా తలకిందులు**

కట్ చేస్తే బిగ్‌బాస్ 9కి వచ్చాక పరిస్థితి తలకిందులైంది. పిక్నిక్‌కు వచ్చినట్లు ఓ మూలన కూర్చునేవాడు. ఏదో కరువులో ఉన్నట్లు అమ్మాయిలను ఓరగా చూస్తూ అదే పెద్ద పనిగా పెట్టుకున్నాడు. ఇతడు చేసిన పనులకు మూడోవారం ఎలిమినేట్ అయి వెళ్లిపోయేవాడే! కానీ నాగార్జున చెప్పిన హింట్లను గ్రహించాడు. ఎప్పుడూ ఆడాళ్ల చేతులు రాస్తూ కూర్చోవడమేనా? అని నాగ్ గడ్డి పెట్టడంతో తేరుకున్నాడు. ఇలాగే ఉంటే నీ ఆట ముగిసిపోతుందని వార్నింగ్ ఇవ్వడంతో అలర్ట్ అయ్యాడు.

**రూటు మార్చాడు**

అప్పటికే వరుసగా కామనర్లు ఎలిమినేట్ అవుతుండటంతో ఒక్కసారిగా యూటర్న్ తీసుకున్నాడు. ఆట, మాట, తీరు అన్నీ మార్చుకున్నాడు. అగ్నిపరీక్షలో కనిపించిన కల్యాణ్‌ను తిరిగి చూపించాడు. నాలుగోవారం నుంచి విజృంభించి ఆడాడు. టాస్కులు వస్తే గెలిచేవరకు వేటాడాల్సిందే అన్నంత కసిగా ఆడాడు. అందరితోనూ కలిసిపోయాడు. మనింటి కుర్రాడే అన్నంతగా ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకున్నాడు.

**జనాలకు కనెక్ట్..**

తనకు ఇష్టమైనవాళ్లు ఎలిమినేట్ అయినా, బాధపడుతున్నా అస్సలు తట్టుకునేవాడు కాదు. వాళ్లకు ఏదైనా బాధ వచ్చిందంటే ఇతడే ఎక్కువ ఏడ్చేవాడు. అలా కల్యాణ్ స్వభావానికి ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు. ఎన్నో అవమానాలు పడ్డ కల్యాణ్ పడ్డచోటే లేచి నిల్చున్నాడు. ఛీ కొట్టినవారితోనే శెభాష్ అనిపించేలా చేసుకున్నాడు. తనూజతో పోటీపడేవాళ్లే లేరా? అన్న సమయంలో అందరికీ ఓ ఆశాదీపంలా కనిపించాడు.

**పారితోషికం ఎంత?**

కల్యాణ్ కోసం సోషల్ మీడియాలో బోలెడంత సింపతీ ప్రచారం జరిగింది. సోల్జర్ అని, పేదవాడు అని రకరకాలుగా ప్రచారం చేశారు. అది అతడికి బాగా కలిసొచ్చింది. అయితే హౌస్‌లో మాత్రం అతడెప్పుడూ ఆ కార్డులు బయటకు తీసి వాడుకోవాలని చూడలేదు. కానీ బిగ్‌బాస్ మాత్రం కుదిరినప్పుడల్లా అతడు జవాన్ అని గుర్తు చేశాడు. జై జవాన్ అన్న నినాదం కూడా అతడి విజయంలో కీలక పాత్ర పోషించింది.

# రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు

-**మొదటిపేజీ తరువాయి**

పారేది కూడా మహబూబ్‌నగర్ జిల్లాలోనే. అయినా కూడా అప్పటికి 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ కానీ.. సుమారు 20 ఏండ్లు పాలించిన టీడీపీ కానీ.. పాలమూరు తిరిగి కోలుకోలేని దెబ్బ కొట్టాయి.' అని కేసీఆర్ తెలిపారు. ' అప్పర్ కృష్ణా, భీమా, తుంగభద్ర ఎడమ కాల్వ ప్రాజెక్టుల ద్వారా ఆనాటికి 174 టీఎంసీలు పాలమూరు రంగారెడ్డికి రావాల్సి ఉండేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణ పాలిట పెను శాపంగా పరిణమించింది. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. ప్రతిపాదించబడిన ప్రాజెక్టులను మార్చకూడదు.. వాటిని కొనసాగించాలని ఎస్ఆర్‌సీ యాక్ట్ చెబుతుంది.. కానీ వాటిని కాదని మొత్తం క్యాన్సిల్ చేశారు. గోదావరి మీద దేవనూరు ప్రాజెక్టు, ఇచ్చంపల్లి రకరకాల ప్రాజెక్టులను అబాండ్ చేశారు. అందులో మహబూబ్‌నగర్‌కు తీవ్ర అన్యాయం జరిగింది. ' అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

**పాలమూరు ఎత్తిపోతలు కొత్త స్కీం కాదు**

' ఇవాళ మహబూబ్‌నగర్‌కు ఇచ్చే పాలమూరు ఎత్తిపోతలు కొత్త స్కీం కాదు.. గతంలోనే 174 టీఎంసీలకు రూపకల్పన జరిగింది. దీనిపై ఉద్యమం సమయంలోనే బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు వెళ్లామని గుర్తుచేశారు. కానీ రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరిస్తుంది కాబట్టి.. అప్పుడు మా వినతిని తిరస్కరించారు. సమైక్య పాలనలో పాలమూరుకు గంటెడు నీళ్లు అడిగినోళ్లు లేరు. అనంతరం బచావత్ సుమోటోగా 17 టీఎంసీలు జూరాలకు మంజూరు చేశారు. సాంకేతిక కారణాలు, ఇతరత్రా చూపించి జూరాల ఇక్కడి నుంచి ఎత్తగొట్టద్దు.. వేరే దగ్గర కట్టవద్దని ఒక కండిషన్ పెట్టారు. 1974-78 మధ్య కేటాయిస్తే దాన్ని పట్టించుకున్న వాళ్లెవరూ లేరు. అంజయ్య ముఖ్యమంత్రి అయ్యాక దానికి ఫౌండేషన్ స్టోన్ వేశారు. తెలంగాణ ప్రాజెక్టు కాబట్టి దాన్ని పట్టించుకోలేదు. ఒక అనాథలా బ్యారేజి వరకు కట్టేశారు. దానికి కాల్వలు లేవు.. నీళ్లు రావు.. పొలాలు పారయి.. కృష్ణా నది నీళ్లు వస్తాయి.. గేట్ల ద్వారా పోతాయి. 2001లో గులాబీ జెండా ఎగిరే దాకా ఇదే పరిస్థితి ఉంది.' అని కేసీఆర్ వివరించారు.

**నేను నిలదీస్తే చంద్రబాబు జూరాల కట్టాడు**

' చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకున్నాడు.. దాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెప్పి, ఇష్టమొచ్చినన్ని పునాది రాళ్లు వేశారు. ఉద్యమ సమయంలో ఈ పునాది రాళ్లపై మాట్లాడాను. ఈ పునాది రాళ్లు అన్ని ఎందుకు.. పట్టుకుని ఏడ్చేందుకా? వాటన్నింటినీ పట్టుకెళ్లి కృష్ణానదిలో అడ్డం వేస్తే చెక్‌డ్యామ్ అయినా అవుతదని చెప్పేవాడిని. ఒక్క డ్రాప్ వాటర్ కూడా పొలాలు పారడానికి రాలేదు. దీంతో పాలమూరు జిల్లాలో ప్రతి నియోజకవర్గం నుంచి ముంబైకి పొట్టచేత పట్టుకుని వలసలు పోయారు. దీనిపై జిల్లాకు చెందిన అనేక కవులు పాటలు రాశారు. రెండు ప్రాజెక్టులు పెడితే రెండింటినీ నిర్లక్ష్యం చేశారు. అప్పట్లో చంద్రబాబు ఒక స్లోగన్ ఇచ్చారు.. సమైక్య రాష్ట్రంలోనే సమగ్ర అభివృద్ధి. జూరాల కొంత ముంపు ప్రాంతం కర్ణాటకలో ఉంటది. రూ.13 కోట్లు వాళ్లకు పరిహారం కట్టాల్సి ఉంటుంది. కానీ చంద్రబాబు కట్టడు. దీనిపై మహబూబ్‌నగర్ టౌన్‌లో జరిగిన ప్రథమ మహాసభలో నిలదీశా. అప్పుడు మోకాళ్ల మీద పరిగెత్తి జూరాల ప్రాజెక్టు కట్టాడు. ఆ తర్వాత తెలుగు దేశం ఎమ్మెల్యేనే ఆర్డీఎస్ కెనాల్‌ను బాంబులు పెట్టి పేల్చేసిండు.' అని కేసీఆర్ తెలిపారు.

**ప్రతిసారి ఏమారుస్తూనే వచ్చారు**

' తెలంగాణ ఉద్యమం ఎంచుకున్న తర్వాత చేసిన తొలి పాదయాత్ర జోగులాంబ నుంచి గద్వాల చేశా. ఈ అన్యాయం సంగతేంటని, ప్రభుత్వాన్ని ఎండగట్టడానికి ఈ పాదయాత్ర చేశా. 80 వేల ఎకరాలకు పారాల్సిన ఆర్డీఎస్ కెనాల్ 10 వేల ఎకరాలకు వచ్చింది.. అయినా అడిగే నాథుడు లేడు. ఆర్డీఎస్ హెడ్వర్క్స్ ఉన్న రాయచూర్ నుంచి కాల్వ మొత్తం తిరిగి.. దాన్ని అర్థం చేసుకుని ఈ పాదయాత్ర చేశా. అలా దాన్ని గొడవ చేస్తే.. జూరాల నుంచి ఆర్డీఎస్‌కు లింక్ కెనాల్ పెట్టారు. ఇలా ప్రతిసారి ఏమార్చడం, తెలంగాణ ప్రజలను దగా చేయడం తప్ప ఒక్క చుక్క నీరు రాలేదు. సరే అని కొట్లాడుతూ వెళ్లాం.. ప్రజలందరూ కలిసి వచ్చారు.. అదృష్టం బాగుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ' అని కేసీఆర్ తెలిపారు.

**పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ లైన్‌లోకి తెచ్చాం**

పాలమూరు జిల్లా దరిద్రం.. ఆ దరిద్రంలోకి పాలమూరును నెట్టివేయబడ్డ పరిస్థితి.. తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కాదు.. వెనుకపడేయబడ్డ ప్రాంతమని ఎప్పుడూ చెబుతూ ఉండేవాడిని అని కేసీఆర్ గుర్తుచేశారు. పాలమూరులో ఎండాకాలం వస్తే గంజి కేంద్రాలు పెట్టేవాళ్లు. ఆ పరిస్థితి చూసి ఏడ్చేవాళ్లమని తెలిపారు. ' కృష్ణా నది 300 కి.మీ. పారే మహబూబ్‌నగర్ జిల్లా అంతగా దిగజారిపోయింది. కేటాయింపులు లేవా ఉంటే ఉన్నాయి.. రకరకాల ప్రాజెక్టులు ఉంటాయి.. కానీ రావు.. చూడ్డానికి ముఖ్యమంత్రి దత్తత జిల్లాగా ఉంటది.. కానీ ఏవీ రావు.. రాష్ట్రం వచ్చిన తర్వాత మొత్తం సమీక్ష చేసుకున్నాం.. మనకు రావాల్సిన వాటా ఎంత? దగా ఎక్కడ జరిగింది? ఎలా సరిదిద్దాలని ఆలోచన చేశాం. మహబూబ్‌నగర్ జిల్లాను ఆదుకోవాలని ప్రస్థానం ప్రారంభించాం. యుద్ధప్రాతిపదికన పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ చేశాం. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి అన్నింటినీ లైన్‌లోకి తెచ్చాం. నికరంగా ఆరున్నర లక్షల ఎకరాలకు ఆయకట్టు తెచ్చాం. అలాగే అనేక చెక్‌డ్యామ్‌లు కట్టాం. ఆర్డీఎస్ కెనాల్ మోసం జరిగింది కాబట్టి తుంగభద్ర మీద పెట్టి తుమ్మిళ్ల లిఫ్ట్ తెచ్చి, పూర్తి చేశాం. ఆయకట్టు పారిపించాం. మిషన్ కాకతీయలో టాప్ ప్రియారిటీ ఇచ్చి మైనర్ ఇరిగేషన్ చెరువుల సామర్థ్యాలను పెంచాం. అలా 1.5 లక్షల ఎకరాలకు దోహదపడింది.' అని కేసీఆర్ తెలిపారు.

' మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో కురిసే ప్రతి వర్షం చుక్క కృష్ణా నదిలోకే వెళ్తుంది.. ఇవి కృష్ణా బేసిన్‌లో ఉన్నాయి. సమైక్య రాష్ట్రంలో జరిగిన మోసం నుంచి బయటపడాలంటే కొట్లాడి మన వాటా మనం సాధించుకోవాలి.. కృష్ణా జలాల పునఃపంపిణీపై ట్రిబ్యునల్ వేయించాలని స్ట్రాటజీతో వెళ్లాం. ఈ ప్రాజెక్టులను పూర్తిచేస్తూనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టాం.ఈ పథకానికి 173 టీఎంసీలు తీసుకోవాలనేది బీఆర్ఎస్ స్ట్రాటజీ. ఎలా తీసుకోవాలంటే అనేక ఆంక్షలు, ఏపీ నుంచి వచ్చే వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని నికరంగా లెక్కలు తెప్పించాం. మహబూబ్‌నగర్ జిల్లాలో మైనర్ ఇరిగేషన్‌లో బచావత్ ట్రిబ్యునల్ ఎప్పుడు ఉన్న చెరువులెన్నీ.. ఇప్పుడున్నవెన్నీ అనేది లెక్కలు తీయించి, కేంద్రానికి సమర్పించాం. ఆనాడు పాలమూరు ప్రాజెక్టుకు 90.81 టీఎంసీలు కేటాయించాం.. ఇంకా వాటా వచ్చేది ఉంటే అందులో వచ్చే నీటిని దీనికే అటాచ్ చేస్తామని 173 టీఎంసీలు తీసుకోవాలని అనుకున్నాం. బచావత్ ట్రిబ్యునల్‌లో ఒక నిర్ణయం స్పష్టంగా ఉంది. ఆంధ్రావాళ్లు మొదట్నుంచి గోదావరి నీళ్లను కృష్ణా డెల్టాకు తెచ్చుకుంటామని తెచ్చుకున్నారు. దానిలో భాగంగానే 80 టీఎంసీలు తీసుకున్నరు. 80 టీఎంసీలు తీసుకుంటున్నాం కాబట్టి పైన రాష్ట్రాలకు బచావత్ ట్రిబ్యునల్ ద్వారా ఇస్తామని వాళ్లు డీపీఆర్‌లో స్పష్టంగా చెప్పారు. అది తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఇస్తారు.. అందులో తెలంగాణకు 45, కర్ణాటకకు 21, మహారాష్ట్రకు 14 టీఎంసీలు ఇవ్వాలి. కర్ణాటక, మహారాష్ట్ర వాళ్లు ఆ నీటిని వాడుకుంటున్నారు.. ట్రిబ్యునల్ కేటాయించిన 45 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్‌లో నష్టపోయిన 45 టీఎంసీలు కలిపి 90.81 టీఎంసీలకు దాన్ని ప్రతిపాదించాం. ప్రాజెక్టుకు 35 వేల కోట్లు మంజూరు చేశాం. అందులో 27 వేల కోట్లు ఖర్చు చేసి 88-90 శాతం పనులు పూర్తి చేశాం. ఆంధ్రాతో పంచాయితీ ఉంటుందని.. వీలైనంత తొందరగా నీటిని తీసుకోవాలని 145 మెగావాట్ల కెపాసిటీ పంప్‌లను పెట్టాం. వాటిని బీహెచ్ఈఎల్ ప్రత్యేకంగా రూపొందించి ఇచ్చింది. తర్వాత అనుమతులపై అనేక అనేక మెలికలు పెట్టారు. భూసమీకరణలో ఇబ్బందులు తెచ్చారు.. అయినా 27వేల ఎకరాలకు సమీకరించాం.' అని కేసీఆర్ వివరించారు.

**తోలు తీస్తాం.. ఇవాల్టి దాక కథ వేరు.. రేపట్నుంచి వేరు.. కాంగ్రెస్ సర్కార్‌కు కేసీఆర్ వార్నింగ్**

పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ అధినేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి మౌనంగా ఉన్నానని.. ఇక తప్పనిసరి పరిస్థితి అని బయల్దేరానని తెలిపారు. అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని ఎండగడతానని పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామగ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతామని తెలిపారు. వాటికి తానే స్వయంగా హాజరవుతానని తెలిపారు. ప్రజాక్షేత్రంలో నిష్క్రియ ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గంతో కేసీఆర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ తెచ్చిన పార్టీగా, ప్రధాన ప్రతిపక్షంగా తమపై రెండు బాధ్యతలు ఉన్నాయని తెలిపారు. మేం అడ్డం పొడువు మాట్లాడి, కారుకూతలు కూసి ఏదో చేస్తామంటే ఇక నడవదని అన్నారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు. ప్రజల్లో ఎక్కడికక్కడ నిలబెడతామని అన్నారు. తొందరపడి ఏ పని చేయట్లేదని.. అక్కసుతో మాట్లాడట్లేదని కేసీఆర్ తెలిపారు. అనేక రకాల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉందని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రాష్ట్రం మొత్తానికే ముప్పు వచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటు గోదావరి మీద చంద్రబాబు దోపిడీ చేస్తుంటే దాని మీద చప్పుడు లేదు.. ఇటు కృష్ణాలో పాలమూరు ఎత్తిపోతల మీద ఘోరం జరుగుతుంటే దీనిపైనా చప్పుడు లేదు.. మరి రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉన్నట్లు అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందని నిలదీశారు. అందుకే ఈ పిరిస్థితుల్లో నేనే స్వయంగా రంగంలోకి దిగాలని అనుకున్నా అని స్పష్టం చేశారు. ఇవాళ మీటింగ్‌లో డిసైడ్ అయినమని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆయా జిల్లా నాయకులతో సమావేశమై, కచ్చితంగా పెద్ద ఎత్తున గ్రామగ్రామాన సభలు పెడతాం.. కవులు, గాయకులను తట్టి లేపుతామని తెలిపారు.. అక్కడి ప్రజలకు జరిగే అన్యాయాన్ని జలదోపిడీని అరకట్టాలని మీడియాను కూడా విజ్ఞప్తి చేశారు.. ఇన్ని రోజులు ఒకరకంగా పోయాం.. ఇక తప్పేటట్లు లేదు.. తెలంగాణ కోసం ఎవరితోనైనా కొట్లాడతామని స్పష్టం చేశారు. భయపడమని అన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాలని.. మా కండ్ల ముందే ఇంత దుర్మార్గం జరుగుతుంటే కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉండాలని ప్రశ్నించారు.

**నీ ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి.. రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్**

ప్రజలు ఎక్కడ చూసినా బీఆర్ఎస్ రావాలని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ అధినేత తెలిపారు. తమ చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కోల్పోవడమే దీనికి కారణమని చెప్పారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ మొత్తం బ్రోకర్ దందానే అని ప్రశ్నించారు. అలాగే తాము ఫార్మా సిటీని ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందో వివరించారు. అనుకోకుండా కొన్ని ప్రాంతాలకు, కొన్ని రాష్ట్రాలకు కలిసొస్తాయి. నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో కలరా వ్యాధి వ్యాపించి ప్రజలు ఇబ్బడి ముబ్బడిగా చనిపోయారు. అప్పుడు ఎక్కడికక్కడ లోకలైజ్‌డ్ ప్రొడక్షన్ ఉండాలని ఐడీపీఎల్ అని పెట్టారు. వాటిని కొన్ని కీలక రాష్ట్రాల్లో పెట్టారు. అందులో ఒకటి హైదరాబాద్‌కు వచ్చింది. ఐడీపీఎల్ పుణ్యమా అని కొంతమంది నేర్చుకుని బయటకొచ్చి స్వయంగా కంపెనీలు పెట్టి విస్తరించారు. వాటిలో అంజిరెడ్డి ఒకరు.. ఆయన దగ్గర పనిచేసిన వాళ్లు కూడా బయటకొచ్చి వాళ్లు కూడా కంపెనీలు పెట్టారు. ఇలా హైదరాబాద్ నగరం మెడికల్, ఫార్మా హబ్‌గా మారింది. అలా ఫార్మా ఎకో హైదరాబాద్‌లో బిల్డ్ అవ్వడం వల్ల ఇబ్బడిముబ్బడిగా కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయి. ఇప్పుడు మూడో వంతు ప్రపంచానికి జీనోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సిన్ సరఫరా అవుతుంది.' అని కేసీఆర్ తెలిపారు. నిజాం కాలం నుంచి ఫార్మా కంపెనీలు వస్తూ వస్తూ.. హైదరాబాద్ ఫార్మారంగానికి బెస్ట్ డెస్టినేషన్‌గా మారిందని కేసీఆర్ తెలిపారు. అయితే ఆ కంపెనీల్లోని రసాయన కారకాలు ఇబ్బందిని కలిగిస్తాయి. దీని నుంచి హైదరాబాద్‌ను బయటపడాలి.. అలా అని ఫార్మాను వదులుకోలేం.. అందుకే నాలుగు టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను వెతికామని తెలిపారు. ' మందులు తయారుచేసే క్రమంలో కొంత వేస్టేజి ఉంటుంది.. దాన్ని ఎలా మేనేజ్ చేయాలంటే కొంత తెలివి కావాలి. ఒక ఫార్మా కంపెనీ ముందు నుంచి వెళ్తే మన దగ్గర వాసన వస్తది.. అదే వేరే దేశంలో అయితే అలా రాదు.. వాటి గురించి తెలుసుకోవడానికి ప్రపంచ దేశాలు తిప్పించాం. ప్రపంచవ్యాప్తంగా తిప్పి ఒక ఆలోచనకు వచ్చాం.

## కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధం

-**మొదటిపేజీ తరువాయి**

ఆర్థిక వ్యవస్థను ఆయనే దెబ్బ తీశారన్నారు. కేసీఆర్ వస్తే ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను చూపిస్తామన్నారు. కృష్ణా జలాల్లో 36 శాతం వాటా అంగీకరించింది కేసీఆర్ మాత్రమేనని, 71 శాతం వాటా కోసం తాము పోరాడుతున్నామన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ఉద్ఘాటించారు. ఈరోజు( ఆదివారం, డిసంబర్ 21వ తేదీ) బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం తెలంగాణ భవన్‌లో జరిగింది. కేసీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశం అనంతరం ఇదే విషయాన్ని కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ స్పష్టం చేశారు. తాము నిర్వహించిన సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించామన్నారు. ఇందులో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న ద్రోహాన్ని ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. దాదాపు 8 నెలల తర్వాత మీడియా ముందుకు వచ్చిన కేసీఆర్ మాట్లాడుతూ.. కృష్ణా జలాల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడింది. ఈ ప్రభుత్వం 45 టీఎంసీలకే కేంద్రం దగ్గర అంగీకరించింది. దీన్ని నిరసిస్తూ జిల్లా, మండల స్థాయిలో నిరసనలు తెలపాలని నిర్ణయించాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపైనా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించాం. దీనిపైనే ప్రధానంగా చర్చించాం.

రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న ద్రోహం గురించి చర్చించాం. మహబూబ్‌నగర్ జిల్లాలో 308 కి.మీ మేర కృష్ణా నది ప్రవహిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు జిల్లా వివక్షకు గురైంది. పాలమూరు గురించి గరెటడు నీళ్లు అడిగే వాడే లేడు. ఏపీ ఏర్పాటుతో మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. పాలప్రతిపాదిత ప్రాజెట్టులు మార్చొద్దని ఎస్ఆర్‌సీ స్పష్టంగా చెప్పింది. గతంలో చంద్రబాబు మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకున్నారు. ఆయన ఇష్టమొచ్చినట్లు పునాది రాళ్లు వేశారు. పాలమూరు ప్రాజెక్టు అనేది ఎత్తిపోతల ప్రాజెక్టు కాదు. గతంలోనే నీటి కేటాయింపులు జరిగాయి. అయినా పాలమూరు జిల్లాలో విపరీతమైన కరువు. కేంద్రం, రాష్ట్రం కలిసి అన్యాయం చేశాయి' అని కేసీఆర్ విమర్శించారు

నీటి వాటాల విషయంలో కేసీఆర్ హయాంలోనే రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. “811 టీఎంసీల నికర జలాల్లో మనకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసి, మూడు జిల్లాలకు కేసీఆరే మరణశాసనం రాశారు” అని తీవ్రంగా విమర్శించారు. ఏపీ జలదోపిడీకి కేసీఆర్ సహకరించారని, తాము 71 శాతం వాటా కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. జనవరి 2 నుంచి కృష్ణా, గోదావరి జలాల వాటాపై అసెంబ్లీలో చర్చిద్దామని ప్రతిపాదించారు.

“మీ పాలన, మా పాలనపై చర్చిద్దామంటే కేసీఆర్ ముఖం చాటేస్తున్నారు. ఆయన అసెంబ్లీకి రావాలి, ఆయన గౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లదు” అని హామీ ఇచ్చారు.

ప్రాజెక్టుల విషయంలో ఎన్‌డీఎస్‌ఏ సూచనలు, నిపుణుల కమిటీ సలహాల మేరకే ముందుకెళ్తున్నామని సీఎం స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ నేతలకు అనుమానాలుంటే, నిజనిర్ధారణ కమిటీని వేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం'

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రపతి ఏటా చేపట్టే శీతాకాల పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా శీతాకాల పర్యటన సందర్భంగా రాష్ట్రపతి హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులతో కలిసి 'ఎట్ హోం' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. డిసెంబర్ 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌కు 'ప్రెసిడెంట్స్ కలర్స్' ప్రదానం చేయడం వంటి అధికారిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. తన పర్యటన ముగింపులో భాగంగా రాష్ట్ర ప్రముఖులకు ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ ఎట్ హోం కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొన్నారు.

## 'కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా?'

-**మొదటిపేజీ తరువాయి**

మహేష్ గౌడ్. కేసీఆర్, హరీష్ చేసిన తప్పిదాల వల్లే నదీజాలల సమస్యలు వచ్చాయన్నారు. వృథా ప్రాజెక్టుల కోసం కేసీఆర్ అనవరసరప ఖర్చు చేశాడని, తామ కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కోరుకుంటన్నామన్నారు. అప్పులపై కేసీఆర్ ఏం సంజాయిషీ ఇస్తారో చూద్దామన్నారు. ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం సీట్లు గెలిచామని, మరి బీఆర్ఎస్ ఎక్కడుంది?అని ప్రశ్నించారు మహేష్ గౌడ్.

## ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది

-**మొదటిపేజీ తరువాయి**

నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. సీపీ రాధాకృష్ణన్, జిష్ణుదేవ్‌వర్మ, శ్రీధర్‌బాబు ఒకే వేదికపై ధ్యానం చేశారు. డిసెంబరు 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రకటించిందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృ ష్ణన్ అన్నారు. ధ్యానం, యోగాలో భారత్ ఎప్పుడూ ముందుం టుందని కొనియాడారు. మన దేశం ఓ ఆధ్యాత్మిక కేంద్రమని, వికసిత్ భారత్‌లో ఆర్థిక అభివృద్ధే కాదని, దేశ శాంతి కూడా భాగంగా ఉంటుందని పేర్కొన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థకు ఆయన అభినందనలు తెలిపారు. శాంతి, సామరస్యం, ఆధ్యాత్మికతను ఈ సంస్థ ప్రోత్సహిస్తోందని అన్నారు. అందరూ ధ్యానం చేసేలా శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్ (దాజీ) చొరవ చూపుతున్నారని తెలిపారు. “భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తోంది. ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలి. డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవంగా యూఎన్‌వో ప్రకటించింది. యోగా, ధ్యానం చేయడంలో భారత్ ఎప్పుడూ ముందుం టుంది. భారతదేశం ఓ ఆధ్యాత్మిక కేంద్రం. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ప్రధాని మోదీ పని చేస్తున్నారు. వికసిత్ భారత్‌లో ఆర్థికాభివృద్ధే కాదు, దేశ శాంతి భాగంగా ఉంటుంది.“

**వర్చువల్ ద్వారా లక్ష మందితో ధ్యానం**

ధ్యానం వల్ల అన్నింటిని జయించవచ్చన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వేదాలు ,ఉపనిషత్తులు, భగవద్గీత ధ్యానం గురించి ప్రస్తావించాయని తెలిపారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనను జయించవచ్చని దాజీ వివరించారు. మనసు కేంద్రంగా ధ్యానం చేస్తే సత్ఫలితాలు ఉంటాయని అన్నారు. రాత్రి 8 గంటలకు కన్హా శాంతివనం వేదికగా వర్చువల్ ద్వారా లక్ష మందితో ధ్యానం చేయిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ధ్యానం కోసం ఎవసఙ్ఖఆశీఅఝఎ.స్త్రశ్రీశీఝశ్రీ/వఅ లో లాగిన్ అవ్వండి. “ధ్యానం వల్ల అన్నింటిని జయించవచ్చు. వేదాలు , ఉపనిషత్తులు, భగవద్గీత ధ్యానం గురించి ప్రస్తావిం చాయి. ప్రజలందరూ పరస్పర సహకారంతో శాంతితో మెలగాలి. భగవద్గీతలోనూ ధ్యానం గురించి, వాటి ప్రయోజనాల గురించి ప్రస్తావన ఉంది.“- జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ గవర్నర్ మనసు ప్రశాంతంగా ఉంటే ఏకాగ్రత వస్తుంది : ధ్యానంతో ప్రశాంతంగా ఉండొచ్చని కమలేశ్ డి.పటేల్ (దాజీ) అన్నారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనను జయించొచ్చని తెలిపారు. మనసు కేంద్రంగా ధ్యానం చేస్తే సత్ఫలితాలు ఉంటాయని, మనసు ప్రశాంతంగా ఉంటే ఏకాగ్రత వస్తుందని అన్నారు. తద్వారా సునాయాసంగా విజయాలు సాధించొచ్చని, ధ్యానం చేశాక వచ్చే మార్పును మనం గమనించొచ్చని తెలిపారు. 170 దేశాలు ఇవాళ మెడిటేషన్ జరుపుతున్నాయని, 2,600 మెడిటేషన్ సెంటర్లలో మెడిటేషన్ చేస్తున్నారని వివరించారు

# పేదలకు నాణ్యమైన వైద్యం అందించుటకే సంజయ్ నగర్ మెగా వైద్య శిబిరం డాక్టర్ రంజిత్ (లయన్స్ క్లబ్ జనగామ కింగ్స్)

**సామాన్యుడి అస్త్రం జనగామ** 200 ల మందికి పైగా ఉచిత వైద్యం అందించిన డాక్టర్లకు కృతజ్ఞతలు మంగళంపల్లి రాజు (సోషల్ వాయిస్ ఫౌండేషన్) ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభించిన 15వ వార్డు మాజీ కౌన్సిలర్ మారబోయిన పాండు జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక సంజయ్ నగర్ కమ్యూనిటీ హాల్లో మంగళంపల్లి రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. సోషల్ వాయిస్ ఫౌండేషన్ మరియు లయన్స్ క్లబ్ జనగామ కింగ్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని 15వ వార్డు మాజీ కౌన్సిలర్ మారబోయిన పాండు ప్రారంభించారు. ఈ శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, స్త్రీల వైద్య నిపుణులు, న్యూరో, కంటి, పళ్ళ, చర్మ, కిడ్నీ నిపుణులు పాల్గొని 200 మందికి పైగా సంజయ్ నగర్ కాలనీవాసులకి వైద్యం అందించి ఉచితంగా మెడిసిన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్ మాట్లాడుతూ జనగామలో చాలామంది



పేద ప్రజలకి నాణ్యమైన వైద్యం ఇంకా చేరువ చేయాలని ఉద్దేశంతో జనగామ డాక్టర్ల బృందం లైన్స్ క్లబ్ సహకారంతో సోషల్ వాయిస్ ఫౌండేషన్ సహకారంతో శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేసి ఎక్కువ మంది పేదలకు నాణ్యమైన వైద్యం అందించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ డాక్టర్లు పేదలకు మంచి వైద్యం అందించే క్రమంలో




సోషల్ వాయిస్ ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు రంజిత్ న్యూరో హాస్పిటల్, నవ్య స్కిన్ కేర్ హాస్పిటల్, శ్రీ సరోజినీ కంటి హాస్పిటల్, డా. ఎన్ ఎన్ దంత వైద్యశాల, ప్రీతి కిడ్నీ సెంటర్, శిశు రక్ష పిల్లల హాస్పిటల్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శాలల సిబ్బంది, సోషల్ వాయిస్ ఫౌండేషన్ సభ్యులు బిట్ల చిన్న, తుంగ కౌశిక్, నల్ల వినోద్, నల్ల రాహుల్, శ్రీ చరణ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**సామాన్యుడి అస్త్రం జనగామ** దజనగామ జిల్లా కేంద్రంలో రేణిగుంట్ల మురళి అధ్యక్షతన పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పిఎస్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ బుర్ర రమేష్ గౌడ్ ఎన్నికల అధికారిగా, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా మర్యాల రమేష్ బాబు, అధ్యక్షుడిగా వేల్పుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా గైని శంకరయ్య, ఉపాధ్యక్షులుగా నల్ల లలిత, పి. శ్రీధర్, నిర్వహణా కార్యదర్శులుగా ఇ. శ్రీనివాస్ రెడ్డి, ఎ. సుజాత, కార్యదర్శులుగా సిహెచ్. ఉపేంద్రం, జి. మంజుల, సంయుక్త కార్యదర్శులుగా జాన్ సుందర్, కే. వినోద రాణి, ట్రెజరర్‌గా బుక్క శ్రీనివాస్, స్టేట్ కౌన్సిలర్లుగా సిహెచ్. సమ్మక్క, దోర్నం ప్రభాకర్‌లు ఎన్నికయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ బుర్ర రమేష్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల మనుగడ కోసం ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, ప్రతి పాఠశాలకు ఒక పిఎస్ హెచ్ఎంను, పీఈటీని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడమే లక్ష్యంగా ప్రాథమిక ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా, ఎంఈఓలుగా పి.ఎస్ హెడ్మాస్టర్లనే నియమించాలని తెలిపారు. అలాగే గత రెండున్నర సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల, పెన్షనర్ల జిపిఎఫ్, సరెండర్ లీవ్ ఎన్‌కాష్‌మెంట్, ఐదు డీఏలను తక్షణమే విడుదల చేసి పీఆర్సీని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. టెట్ అర్హత లేని ఉపాధ్యాయులు రాష్ట్రంలో సుమారు 45 వేల మంది, దేశవ్యాప్తంగా సుమారు 25 లక్షల మంది ఉన్నారని, ఈ సమస్య అనేక కుటుంబాల జీవితాలను ప్రభావితం




చేస్తోందని, కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ ద్వారా వెంటనే పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వృథా ఖర్చులకు లేని కొరత...

**సింగరేణి ఆవిర్భవ దినోత్సవ వేడుకలకు నిధుల కొరతనా సిగ్గుచేటు...!**

**సామాజిక సేవకుడు కర్నే బాబురావు అసంతృప్తి .**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** వృథా ఖర్చులకు లేని కొరత సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నిధులు కొరతనా సిగ్గుచేటని మణుగూరు ఏరియా సామాజిక సేవకుడు కర్నే బాబురావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మణుగూరు ఈ నెల 23న జరగనున్న సింగరేణి ఆవిర్భవ దినోత్సవ వేడుకలకు సింగరేణి యాజమాన్యం భారీగా నిధుల కోత విధించడం అన్యాయమని అన్ని ఏరియాలకు పరిమిత నిధులు మాత్రమే విడుదల చేస్తూ కార్పొరేట్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కంపెనీలో బొగ్గు ఉత్పత్తి, ఓబీ తొలగింపులో మణుగూరు ఏరియా ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. గత సంవత్సరం ఆవిర్భవ దినోత్సవ వేడుకలకు మణుగూరు ఏరియాకు రూ.3 లక్షల 60 వేల నిధులు కేటాయించగా, ఈసారి కేవలం రూ.60 వేలే కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సింగరేణి ఆవిర్భవ దినోత్సవాన్ని కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా ఉద్యోగులు తమ కుటుంబాలతో కలిసి ఘనంగా జరుపుకునే పండుగగా భావిస్తారని, అలాంటి వేడుకలను కేవలం కార్యాలయాలకు పరిమితం చేయడం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీస్తోందన్నారు. ఉద్యోగులు కష్టపడి కంపెనీకి లాభాలు తెస్తుంటే, వారి పండుగకు నిధులు తగ్గించడం తగదని పేర్కొన్నారు. గతంలో మైదానంలో భూగర్భ గనులు, ఓసీపీలు, బ్లాస్టింగ్ గ్యాలరీ, రెస్క్యూ, పర్యావరణం వంటి ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను ఘనంగా నిర్వహించేవారని గుర్తు చేశారు. ఈసారి అవన్నీ రద్దు చేసి జీఎం కార్యాలయంలో నామమాత్రంగా నిర్వహించడాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల మనోభావాలను గౌరవించి, ఈ నెల 18న జారీ చేసిన నిధుల కోత సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు మాదిరిగానే స్టేడియంలో కుటుంబ సమేతంగా వేడుకలు నిర్వహించాలని ఆయన కోరారు.

# ప్రజలు, దాతల సహకారంతో 29 ఏళ్లుగా ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

**తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు.. 22.64 లక్షల మందికి వైద్య సేవలు**

**గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు**

**రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి**

**ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో వైద్య శిబిరం**

**సామాన్యుడి అస్త్రం రంపచోడవరం:** సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో



ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ అ అప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. 'అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు అనుకున్న విధంగానే నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను. వైద్య సేవలు, విద్యా, మహిళా సాధికారతకు ఆలోచన చేసి అందుకు తగ్గ సాయం అందిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు' అని భువనేశ్వరి అన్నారు. ప్రజలు, దాతల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విజయవంతం ట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు. 'మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. 2,113 మంది అనాథలకు విద్యను అందించడమే కాకుండా వారికి అవసరమైన అవసరాలు తీర్చుతున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించాము. ఇదంతా ప్రజలు సహకారం, దాతల సహకారంతోనే సాధ్యమైంది. ట్రస్ట్ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దాతలు ముందుకొస్తున్నారు. పేదల కోసం ట్రస్ట్ ఖర్చు చేస్తున్న నిధులకు దాతలు సహకారం అందిస్తున్నారు. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం' అని భువనేశ్వరి తెలిపారు. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. 'ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు' అని ఎమ్మెల్యే మిరియాల శిరిషా అన్నారు. ఏజెన్సీలో ఉచిత వైద్య క్యాంప్ ద్వారా సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. వరదల సమయంలో భువనేశ్వరి తల్లిలా మనల్ని ఆదుకున్నారని, మెడిసిన్, దుప్పట్లు, కూరగాయలు, నిత్యావసరాలు ట్రస్ట్ తరపున అందించారని తెలిపారు. మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలు వైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఫ్రాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ డెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్చి పేదలకు ఫలాలు అందకుండా కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది

**లకవత్ ధన్వంతి జనగామ డీసీసీ అధ్యక్షురాలు**



**సామాన్యుడి అస్త్రం జనగామ** దజనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పును నిరసిస్తూ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు సిద్దిపేట రోడ్ పై ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఈ సందర్భంగా లకావత్ ధన్వంతి మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను దేశ ప్రజలకు దూరం చేయాలని చూస్తుందిని అన్నారు, 2024 లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తె రాహుల్ గాంధీ ఉపాధి హామీ పథకం పని దినాలకు 100 రోజుల నుండి 120 రోజుల వరకు చేస్తాం అని చెప్పారు కానీ నేడు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు కావలసిన అభివృది చేయకుండ పేరు మార్చి పేద కూలిలను అన్యాయం చేస్తుందని అన్నారు, మహాత్మా గాంధీ కన్న గ్రామ స్వరాజ్యం కలను అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆచరణలో పెట్టి గ్రామాలలో వలసలు ఆపేందుకు గ్రామాలల్లోనే పేద కూలీలకు 100 రోజుల పని కల్పించారని,కానీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆ కలను పేద ప్రజల నుండి దూరం చేసే కుట్ర చేస్తుందని అన్నారు.

## జిల్లా ఆసుపత్రి వద్ద మానవతా దృక్పథంతో అన్నదానం కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ అస్త్రం రిపోర్టర్ మొహమ్మద్ అఫ్రోజ్ ఆధ్వర్యం జనగామ పట్టణ అస్త్రం రిపోర్టర్ ఎండి అఫ్రోజు మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ ఈరోజు మహా అన్నసంబర్పన చేసిన జనగామ పట్టణ అస్త్రం రిపోర్టర్ ఎండి అఫ్రోజ్ కి ధన్యవాదాలు తెలియజేశారు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో నిరంతరం మాతో కలిసి ప్రయాణం చేస్తున్న ఎండి అఫ్రోజ్ కి ధన్యవాదములు ఈరోజు మహా అన్న సమర్పణ చేసి మానవత్వం అనే చాటుకున్నారని కొనియాడారు యువత ప్రజలు ప్రతి ఒక్కరూ మానవత్వంతో మీమీ గ్రామస్థాయి పట్టణ స్థాయిలో నిరాశ్రయులకు నిరుపేద కుటుంబాలకు అనాధలకు అండగా నిలవాలని సామాజిక సేవా కార్యక్రమంలో ప్రజలు యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, బింగి నరసింహులు మద్దెల కార్తీక్, పల్లె హరీష్, అరుణ్, గోల్కొండ శ్రీను,కొయ్యోడా విశ్వ, ఎండి అరిఫ్, తదితరులు పాల్గొన్నారు

## యూరియా యాప్ బుకింగ్ వద్దు



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట** :సోసైటీలు, డీలర్ల ద్వారానే సరఫరా చేయాలి తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ రబీ సీజన్‌లో స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేయాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం రైతాంగానికి ఏమాత్రం ఉపయోగకరం కాదని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము విమర్శించారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 20 నుంచి యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేయాలన్న విధానం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. చదువు రాని రైతులు, స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన లేని రైతులు యూరియా పొందడమే కష్టంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పంటలకు అత్యవసరంగా యూరియా అవసరమైన సమయంలో యాప్ ద్వారా బుక్ చేస్తే వారం నుంచి పది రోజుల తర్వాత మాత్రమే సరఫరా జరిగే అవకాశం ఉందని, దీని వల్ల పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. గతంలో అమలులో ఉన్న విధంగానే సహకార సంఘాలు (సోసైటీలు), ఎరువుల డీలర్ల ద్వారానే యూరియా సరఫరా చేయాలని ఆయన కోరారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాప్ విధానంతో రైతాంగాన్ని విస్మరిస్తున్నాయని ఆరోపించారు. యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పద్ధతిలోనే యూరియా సరఫరా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు తమ నిర్ణయాన్ని మార్చుకోకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని చెల్పూరి రాము హెచ్చరించారు

## బిజెపి ప్రభుత్వ నియంత ధోరణిని ఖండించిన కాంగ్రెస్ పార్టీ

**గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి కాంగ్రెస్ పార్టీ**



**సామాన్యుడి అస్రం కమలాపూర్** :కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వం గ్రామీణ పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదల హక్కులను, ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి, గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఈ కీలక పథకాన్ని బలహీనపర్చే ప్రయత్నం చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగింది. ఈ నిరసనలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ పాల్గొని, బీజేపీ ప్రభుత్వ నియంత ధోరణిని తీవ్రంగా ఖండించారు. గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# గాంధీ పేరును తొలగించే కుట్రలకు మణుగూరులో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన కార్యక్రమం

**,సామాన్యుడి అస్త్రం మణుగూరు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మాగాంధీ పేరును తొలగించే కుట్రలకు కాంగ్రెస్ ధీటైన ప్రతిఘటన, జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో దేశ పిత మహాత్మా గాంధీ పేరును తొలగించి, 'వికసిత్ భారత్ జి.రామ్.జి' అనే కొత్త పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టేలా బీజేపీ చేస్తున్న ప్రజావ్యతిరేక, రాజ్యాంగ విరుద్ధ కుట్ర పూరిత విధానాలకు నిరసనగా ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు నేడు మణుగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ పేరును పేదల ఉపాధికి భరోసా ఇచ్చే పథకం నుంచి తొలగించడం కేవలం ఒక పేరు మార్పు కాదుఅది దేశ చరిత్రను, విలువలను, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే బీజేపీ కుట్రకు నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదల పక్షానే నిలబడిందని, జాతీయ ఉపాధి హామీ పథకం అనేది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు జీవనాధారమని గుర్తు చేస్తూ, ఈ పథకాన్ని తీసుకొచ్చినది కాంగ్రెస్ పార్టీనే అని, దాని ఆత్మను, గాంధీ పేరును కాపాడటమే కాంగ్రెస్ శ్రేణుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో "మోడీ డౌన్ డౌన్" గాంధీ తొలగింపుకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుంది" అనే నినాదాలతో జాతీయ రహదారి మార్మోగింది. కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజావ్యతిరేక విధానాలకు తగిన గుణపాఠం చెప్పాలని డిమాండ్ చేశారు. గాంధీ ఆలోచనలు అమరమైనవి, పేదల హక్కులపై కుట్రలకు కాంగ్రెస్ అడ్డుకట్ట, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కోసం కాంగ్రెస్ పోరాటం. గాంధీ పేరును చెరిపివేయాలని చూసేవారికి కాంగ్రెస్ పార్టీ పోరాటంతోనే సమాధానం చెబుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ



సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మండల మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, మాజీ సర్పంచ్ కాటబోయిన నాగేశ్వరావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా సింగరేణి మనుగడ కై పీకే ఓసి డిప్ డిప్ సైట్ సింగరేణి కే కేటాయించాలి

**ఆదివాసి, గిరిజన గ్రామాల అభివృద్ధి, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపుకు ప్రభుత్వం చర్య చేపట్టాలి**

**కాలనీ రోడ్డు అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలి వయా కాలనీ బస్సులు పునరుద్ధరించాలి**

**ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేత**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** మణుగూరు ఏరియా సింగరేణి మనుగడ ఆదివాసి, గిరిజన గ్రామాల అభివృద్ధి, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపుకు ప్రభుత్వం చర్య చేపట్టాలనీ, పీవి కాలనీ రోడ్డు అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేసి వయా కాలనీ బస్సులు పునరుద్ధరించాలనీ కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు కి ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యస్డి. నాసర్ పాషా మాట్లాడుతూ మణుగూరు ప్రాంత అభివృద్ధిలో సింగరేణి సంస్థది కీలకపాత్ర ఇది జగమెరిగిన సత్యం అని ఉన్న గనులు మూత పడనున్నాయనీ ఈ నేపథ్యంలో కొత్త గనులు అనుమతులు ఉన్న గనుల విస్తరణకు సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సి ఉందనీ కానీ అందుకు భిన్నంగా పీకే ఓసి డిప్ సైట్ త్వరలో ఆన్లైన్ వేలం వేయనున్నారనీ ఇతర ప్రైవేటు సంస్థలతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ప్రభుత్వ ప్రోత్సాహంతో జెన్కో కూడా వేలంలో పాల్గొనాలని నిర్ణయం తీసుకుందని మణుగూరు మనుగడ, పర్మినెంట్, కాంటాక్ట్ కార్మికుల ఉపాధి, పరోక్షంగా మరింతమందికి ఉపాధి కల్పిస్తున్న మణుగూరు ఏరియా సింగరేణి భవితవ్యం పై ఈ గని సింగరేణికి కేటాయింపు ఆధారపడి ఉందన్నారు. ఈ విషయమే గత మూడేళ్లుగా ఐఎఫ్టియు ఆధ్వర్యంలో తమ శక్తి మేరకు సమస్యను తమశక్తి మేరకు ప్రజా ప్రతినిధుల అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని కానీ ఎవరు సీరియస్ గా తీసుకోలేదని కొంతమంది నాయకులు సింగరేణి డోకా లేదని ప్రకటించారని కానీ నేటి ప్రక్రియ అందుకు భిన్నంగా ఉందన్న విషయాన్ని అందరూ గమనించాలని ఇప్పటికైనా సింగరేణి పరిరక్షణ మణుగూరు మనుగడకై అందరు కలిసి రావాలని కోరారు. పీకే ఓసి డిప్ సైట్ సింగరేణి కేటాయిస్తే మరో ఇరవై ఏళ్ల పాటు సింగరేణికి, మణుగూరు మనుగడకు డోకా ఉండదని ఈ ప్రాంత ఎమ్మెల్యేగా పీకే ఓసి డిప్ సైడ్ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడాలని ఆయన కోరారు. అలాగే పినపాక నియోజకవర్గం పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామాల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ప్రత్యేకించి పెద్దిపల్లి, రేగుల గండి, కుమ్మరి గుంపు,సర్వాయి గుంపు, రాయన్నపేట, బుడుగుల గ్రామాలు ఇతర ఆదివాసి గ్రామాల అభివృద్ధికై అనగా రహదారులు, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,



పోడు భూములకు పట్టాలు, ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసేలా చూడాలి. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపుకు సంబంధించి జీవో నెంబర్ ట్వంటీ టూ గేజిట్ చేయాలి లేదా హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయంపై శాసన సభలో మాట్లాడాలి తెలంగాణ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలి, అర్హులైన సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి, పంచాయతీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి, చింతా లక్ష్మీ నగర్ గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి త్రాగునీటి వసతి కల్పించాలి. పివి కాలనీ రోడ్డు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి వయా కాలనీ బస్సులు పునరుద్ధరించేలా తగు చర్యలు చేపట్టాలి ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకుడు మిడిదొడ్ల నాగేశ్వరరావు, ఏరియా అధ్యక్షుడు అంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# అరకు లో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో వేడుకలు మహిళలకు 100 చీరల పంపిణీ**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అరకు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అరకు వ్యాలీ మండల కేంద్ర పరిధిలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యుడు కుంభ రవిబాబు తో కలిసి అరకు వ్యాలీ నాలుగు రోడ్ల కూడలిలోని వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయంలో మరోసారి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. 2029లో తిరిగి సీఎం కావాలని ఆకాంక్ష ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే 2029 ఎన్నికల్లో ఘన విజయం సాధించి మరోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం జన్మదిన వేడుకల్లో భాగంగా మహిళలకు 100 చీరలు, 100 మంది పురుషులకు జత బట్టలను పంపిణీ చేశారు. ప్రజాసేవే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకులు పేర్కొన్నారు. ప్రముఖుల పాల్గొనడం ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు, అరకు నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ విజయ్ పాంగి, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ




అధ్యక్షుడు కమ్మిడి అశోక్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవి ప్రసాద్, అనంతగిరి, అరకు వ్యాలీ, డుంబ్రిగూడ, హుకుంపేట, పెదబయలు మండల పార్టీ అధ్యక్షులు కొర్ర సూర్యనారాయణ, స్వాభీ రామ్మూర్తి, పాంగి పరశురాం, పాంగి అనిల్, చంద్రుబాబు, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ భూషణ్, అరకు నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సందడి కొండబాబు తో పాటు జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఔదార్యం చాటిన అమృత అస్తం ట్రస్ట్ నిరుపేద అంత్యక్రియలకు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలం కూనవరం గ్రామంలో వంక సూరయ్య తండ్రి వంక భద్రయ్య నిన్న మరణించిన విషయం తెలుసుకొని నిరుపేద అంత్యక్రియలకు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అమృత అస్తం ట్రస్ట్ సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. మణుగూరు ఏరియా ఆదివారం నాడు స్థానిక ఎన్.టి.ఆర్ నగర్ కు చెందిన వంకా భద్రయ్య అనారోగ్యంతో చనిపోయారు నిరుపేద కుటుంబం కావడంతో సమాచారం తెలుసుకున్న అమృత అస్తం ట్రస్ట్ సభ్యులు భద్రయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు మానవతా దృక్పథంతో తమ వంతు కర్తవ్యంగా మూడు వేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అమృత అస్తం ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తమ వంతు బాధ్యతగా సమాజంలో అత్యఅవసర కాలంలో అన్నార్తులు, అనాథలకు, వృద్ధులకు, నిరుపేదలకు సహాయం చేస్తూ మద్దతుగా నిలుస్తూ తన సేవలు అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూనవరం కాంగ్రెస్ యువ నాయకుడు ఏనిక బాలకృష్ణ, అమృత అస్తం ట్రస్ట్ అధినేత వంశీ, కాంగ్రెస్ నాయకుడు ముసలి శ్రీను, ఉపేందర్,వల్లభనేని రమణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ గారు, పార్టీ నాయకులతో కలిసి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న "కంబాల"

**సామాన్యుడి అస్త్రం కాకినాడ:** కాకినాడ త్రి లైట్స్ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి గారి కాంస్య విగ్రహా ఆవిష్కరణకు కాకినాడ విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ గారిని లి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు మర్యాదపూర్వకంగా కలిశారు. లి అనంతరం పీవీఎన్ మాధవ్ గారు, పార్టీ నాయకులతో కలిసి అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు..



# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

**పాడేరులో మెగా రక్తదాన శిబిరం సేవా కార్యక్రమాలతో వైభవంగా నిర్వహణ**

**పాడేరు: వైసీపీ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** వరత్నాల సృష్టికర్త, ప్రజా సంక్షేమానికి చిరునామాగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పాడేరులో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాడేరు శాసన సభ్యులు, వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ డా. గుమ్మ తనూజ రాణి , మాజీ ఎమ్మెల్యే, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి , పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు బాల సదనంలో ఆనందోత్సవం వేడుకలలో భాగంగా ముందుగా ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాల సదనం ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడి విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా విద్యార్థులు జగనన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ మెగా రక్తదాన శిబిరం తదుపరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో యువత, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి మానవతా భావాన్ని చాటుకున్నారు. మీడియాతో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు వ్యాఖ్యలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మీడియాతో మాట్లాడుతూ, "జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ఆదర్శవంతమైన పాలన అందించారు. నేడు రాష్ట్ర ప్రజలు మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారు. ప్రజల ఆశీస్సులు, దేవుని దయతో రాబోయే ఎన్నికల్లో ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాం. జగనన్నకు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. పాల్గొన్న ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి కూతంగి సూరిబాబు, నాయకులు చెట్టి వినయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, జిల్లా అధికార ప్రతినిధి సురేష్ కుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు లోచలి వరప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, సర్పంచులు చిట్టిబాబు, వనుగు బసవన్న దొరా, గొల్లోరి నీలకంఠం, సోమెలి లక్ష్మణరావు, నాయకులు కోడా సుశీల, డీపీ రాంబాబు, మండల యువజన అధ్యక్షులు గల్లెలి లింగమూర్తి, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, గిడ్డి విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ వంతాల నాగరాజు, మినుముల కన్నపాత్రుడు, నాయకులు కిల్లు కోటిబాబు, లకే రత్నాబాయి, భూర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేమే ఎల్. జకరవలసలో గిరిజనులకు మానవతా ముద్ర

**కల్పవల్లి హ్యూమానిటీ ఛారిటీ ఆధ్వర్యంలో వస్త్రాల పంపిణీ**




**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** డుంబ్రిగుడ మండలం నేమే ఎల్. జకరవలస గ్రామంలో పేద గిరిజన కుటుంబాలకు మానవతా సహాయ హస్తం అందింది. విశాఖపట్నానికి చెందిన కల్పవల్లి హ్యూమానిటీ ఛారిటీ ఆధ్వర్యంలో, గ్రామానికి చెందిన యువకుడు తన స్నేహితుడు రాజేంద్రతో కలిసి నిన్న రాత్రి గిరిజనులకు అవసరమైన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 45 మంది మహిళలకు చీరలు, 35 మంది పురుషులకు చొక్కాలు, లుంగీలు, అలాగే 30 మంది చిన్నారులకు స్వెటర్లు అందజేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ సహాయం గిరిజనులకు ఎంతో ఊరటనిచ్చిందని గ్రామస్తులు తెలిపారు. కల్పవల్లి హ్యూమానిటీ ఛారిటీ సేవా భావంతో ముందుకు వచ్చి గిరిజనుల అవసరాలను గుర్తించి సహాయం చేయడం అభినందనీయమని స్థానికులు ప్రశంసించారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఈ సహాయంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "సమాజంలోని ప్రతి పేదవాడికి సహాయం చేయడమే మా లక్ష్యం. గిరిజన ప్రాంతాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం" అని తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.

# కొంతిలిలో మైకోరైజా వేమ్ జీవన ఎరువు డెమో రైతులకు నూతన ఆశలు

**డా. కె. ప్రదీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమం**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలం, కొంతిలి గ్రామంలో ఆచార్య యస్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రూపొందించిన మైకోరైజా వేమ్ జీవన ఎరువు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించే డెమో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ నిపుణులు డా. కె. ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించగా, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జీవన ఎరువుల ప్రయోజనాలపై ఆసక్తి చూపించారు. మైకోరైజా వేమ్ పంటలకు బలమైన ఆధారం నికర బరువు 1000 గ్రాములు కలిగిన ఈ జీవన ఎరువు ఎస్.3.బి పై ఐ సిఏఆర్ ఏ ఎన్ పి, ప్రమాణాలతో తయారు చేయబడినదిగా నిపుణులు వివరించారు. ఈ మైకోరైజల్ ఇనాక్యులంను ఏదైనా సేంద్రీయ ఎరువుతో కలిపి, విత్తనము లేదా మొక్క వేళ్ళకు క్రింద పడే విధంగా ఉపయోగించాలని సూచించారు. వాడే విధానం మోతాదు ఒక ఎకరానికి సుమారు 5 కిలోల కల్చర్ వాడాలి నేలలో తగినంత తేమ ఉన్న సమయంలోనే వినియోగించాలి రసాయనిక ఎరువులతో కలిపి వాడకూడదు మైకోరైజా వేమ్ ఉపయోగాలు 1. మొక్కకు అత్యవసరమైన భాస్వరాన్ని సమృద్ధిగా అందిస్తుంది 2. జింక్, మాంగనీస్, ఐరన్, కాపర్, కోబాల్ట్, మోలిబ్డినమ్ వంటి సూక్ష్మధాతువులను అందిస్తుంది 3. పంటలు నీటి ఎద్దడిని తట్టుకునే సామర్థ్యం పొందుతాయి 4. నులి పురుగులు, రోగకారక శిలీంద్రముల నుండి సహజ రక్షణ కల్పిస్తుంది 5. నేలలో సేంద్రియ కర్బనము పెరగడానికి దోహదపడుతుంది రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు ఈ జీవన ఎరువు పాక్షిక స్టైరైల్ పద్ధతిలో, లిగ్నైట్ మరియు మెత్తటి ఇసుక మిశ్రమంతో తయారు చేయబడినది. ఎండ తగలని, చల్లని ప్రదేశంలో నిల్వ చేయాలి రసాయనిక ఎరువులతో కలిపి వాడరాదు నేలలో తేమ ఉన్నప్పుడు మాత్రమే వినియోగించాలి వ్యవసాయ పరిశోధనా స్థానం



ఆచార్య యస్.బి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పరిశోధనా స్థానం అమరావతి 522020, పల్నాడు జిల్లా, అని పేరున్నారు. ఈ కార్యక్రమంలో బండంగి, సన్యాసి నాయుడు, పూర్ణిమ, అగతంబిడి, మత్యలింగ, సరస్వతి. బి. జ్వాల, ఏం.గౌరీ, పి. సత్యవతి, బి. కొండబాబు, జన్ని.లీలా పద్మావతి,పాంగి. సన్యాసమ్మ, గ్రామ పంచాయతీ రైతులు భారీసంఖ్యలో చేరుకొని విజయవంతం చేశారు.

# బెన్నవరం అభివృద్ధికి మరో అడుగు

**రక్షిత మంచినీటి పథకం, బిటి రోడ్డు ప్రారంభించిన కిల్లు వెంకట రమేష్ నాయుడు**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :**చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీలో గ్రామాభివృద్ధి దిశగా కీలకమైన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ఏపీ టూరిజం డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై, రక్షిత మంచినీటి పథకంతో పాటు బిటి రోడ్డు ప్రారంభోత్సవంను లాంఛనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకం ద్వారా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. అలాగే బిటి రోడ్డు ప్రారంభంతో గ్రామానికి మెరుగైన రవాణా సదుపాయాలు కలుగుతాయని తెలిపారు. అనంతరం బెన్నవరం సబ్ సెంటర్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో కూడా కిల్లు వెంకట రమేష్ నాయుడు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారి పోలియో చుక్కలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్యాసమ్మ ,ఎక్స్ సర్పంచ్ కర్రీ నాయుడు , టిడిపి సీనియర్ నాయకులు శోభ, శ్రీనివాస్, పూజారి నారాయణమూర్తి, చంటిబాబు, సబ్ సెంటర్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, కూటమి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తూ,



ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.

# రైతుల పంటలు.. దళారుల పాలు

**పేరుకు మాత్రం మార్కెట్లు.. అక్కడ కొనుగోళ్లే ఉండవు..**
**దినసరి మార్కెట్లు లేక సంతలను ఆశ్రయిస్తున్న రైతన్నలు**
**భద్రాద్రి జిల్లాలో ఆరు యార్డులున్నా కొనుగోళ్లు సున్నా**
**ఆదాయం పరిపుష్టిగా ఉన్నప్పటికీ కార్యాచరణ కరువు**
**జిల్లాలో సెస్ ద్వారా ఏటా రూ. 22.65 కోట్ల ఆదాయం**
**ఖమ్మంలా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్**



**భద్రాద్రి కొత్తగూడెం :** 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అనే నానుడి లా ఉంది భద్రాద్రి జిల్లా మార్కెటింగ్ శాఖ తీరు. మార్కెట్ యార్డులు ఉన్నప్పటికీ అక్కడ మార్కెటింగ్ జరగకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించక తప్పడం లేదు. దీంతో రైతుల పంటలు దళారుల పాలవుతున్నాయి. రూ.కోట్ల ఆదాయం తెచ్చిపెడుతున్న రైతులకు మార్కెట్లు ఏమాత్రమూ ఉపయోగపడడం లేదు. ఏటా జిల్లాలో రైతులు పండించిన పంటలు దళారుల పాలవడంతో వారు ఆశించిన లాభాలు రావడం లేదు. జిల్లాలో 5 లక్షల ఎకరాల్లో పంటల సాగవుతున్నప్పటికీ రైతులు వాటిని విక్రయించుకునే ప్రభుత్వం సౌకర్యాలు కల్పించలేకపోతోంది. చివరికి, తేమ శాతం వంటి కొర్రీల కారణంగా వరి ధాన్యాన్ని కూడా చాలామంది రైతులు దళారులకు విక్రయిస్తున్నారు. ఇక అపరాలు, ఇతర పంటలనైతే తప్పని పరిస్థితుల్లో బయట బేరగాళ్లకు అమ్ముకోవాల్సి వస్తోంది. అదీ లేకపోతే సంతల్లోకి వెళ్లి విక్రయించాల్సి వస్తోంది. భద్రాద్రి జిల్లాలోని మార్కెటింగ్ యార్డుల నిర్వహణ ఇప్పటికీ ఉమ్మడి జిల్లా పరిధిలోనే జరుగుతోంది. భద్రాద్రి జిల్లాలో భద్రాచలం, బూర్గంపహాడ్, చర్ల, దమ్మపేట, ఇల్లెందు, కొత్తగూడెంలలో ఆరు మార్కెట్ యార్డులు ఉన్నాయి. వీటికి అనుసంధానంగా 19 నాబార్డు గోదాములు కూడా ఉన్నాయి. వీటి ద్వారా ఏటా రూ.2,265 కోట్ల ఆదాయం మార్కెటింగ్ శాఖకు సమకూరుతోంది. కానీ, వచ్చిన ఆ ఆదాయంతో రైతులకు ఉపయోగపడే సదుపాయాలను కల్పించలేకపోతోంది. గోదాముల ద్వారా కూడా నెలకు రూ.10 లక్షల ఆదాయం వస్తోంది. దీంతోపాటు భద్రాచలం, కొత్తగూడెం మార్కెట్ యార్డుల పరిధిలో షాపింగ్ కాంప్లెక్స్లు కూడా ఉన్నాయి. వీటి ద్వారా కూడా రూ.లక్షల ఆదాయం సమకూరుతోంది. కానీ, రైతులకు ఏమాత్రం ఉపయోగ పడడం లేదు. గతంలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రైతుబజార్ ఉండేది. ఇప్పుడు అది కూడా లేకపోవడంతో రైతులు తాము పండించిన పంటలను విక్రయాలు చేసుకోలేక సంతలకు పరిమితమవుతున్నారు. జిల్లాలో ఆరు మార్కెట్ యార్డులు, దానికి సంబంధించిన చెక్పోస్టులు ఉన్నప్పటికీ వాటి పరిస్థితి 'ఎక్కడ వేసిర గొంగళి అక్కడే..' అన్నట్లుగా ఉంది. ఏ యార్డు చూసినా పెద్దపెద్ద చెట్లు పెరిగి కన్పిస్తోంది. వర్షం వస్తే కొత్తగూడెం మార్కెట్ యార్డంతా బురదమయమవుతోంది. అదే ప్రదేశంలో రైతులకు ఇవ్వాల్సిన యూరియా నిల్వలు ఉంచడం వల్ల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అదే ఆవరణలో పశువుల ఆసుపత్రి కూడా ఉండడంతో పశువులు రావడానికి కూడా ఇబ్బందికరంగా ఉంటోంది.

# 'ప్రమాణమే' ప్రామాణికం




**అశ్వారావుపేట :** గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్లు, వార్డు సభ్యుల పదవీ కాలం లెక్కింపును ప్రమాణ స్వీకారం రోజు నుంచే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుంది. ఆరోజు నుంచే సాంకేతికంగా పాలకవర్గాలు అధికారం పొందుతాయని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం స్పష్టం చేస్తోంది. కౌంటింగ్ రోజు ఎన్నికల అధికారి ఇచ్చిన ధ్రువీకరణ కేవలం గెలుపును మాత్రమే సూచిస్తుంది తప్ప వెంటనే అధికారం రాదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల ఎన్నికలు మూడు విడతల్లో పూర్తయ్యాయి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ఈ నెల 22న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రక్రియ బుధవారంతో పూర్తయింది. ఇక గెలుపొందిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. ఇందుకోసం పంచాయతీ రాజ్ కమిషనర్ ఈ నెల 22న కొత్త పాలకవర్గాల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులు విజయం సాధించినప్పటికీ వారికి సాంకేతికంగా అధికారం రాదు. ప్రమాణ స్వీకారాన్నే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుంది. అప్పటి నుంచే వారి పదవీ కాలం లెక్కలోకి వస్తుంది. గెలుపొందిన రోజు ఎన్నికల అధికారులు ఇచ్చే ధ్రువీకరణ కేవలం విజేతగా గుర్తింపును మాత్రమే సూచిస్తుంది. ఓట్ల లెక్కింపు రోజు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలుపొందిన సర్పంచ్లు, వార్డు సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ పత్రాలు ఆయా అభ్యర్థులు గెలిచినట్లు గుర్తింపును సూచిస్తాయి. వీటితో సాంకేతికంగా అధికారం వారికి రాదు. అధికార బదిలీ కోసం తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలో కొన్ని నిబంధనలను రూపొందించింది. ప్రమాణ స్వీకారానికి ముందు గెలుపొందిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎజెండాతో కూడిన రిజిస్టర్ను అధికారులు గెలుపొందిన వారి ఇంటికి పంపించి సంతకాలు తీసుకుంటారు. పంచాయతీ కార్యాలయంలో పాలక మండలి ప్రమాణ స్వీకారం తర్వాత తొలి సమావేశం ఏర్పాటుపైనా ఎజెండా రిజిస్టర్లో పేర్కొంటారు. ప్రమాణ స్వీకారం రోజున ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రమాణ పత్రాన్ని గెలిచిన వారితో ప్రత్యేక అధికారి చేత చదివించి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం సమావేశ హాజరు రిజిస్టర్లో సంతకం చేయించడం ద్వారా సాంకేతికంగా కొత్త పాలకవర్గాలకు అధికారం వస్తుంది. ఈ తర్వాత పాలకమండలి తొలి సమావేశంలో మినిట్స్ తీర్మానం రిజిస్టర్లో సంతకాలు చేస్తారు. ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజు నుంచి సర్పంచ్, ఉప సర్పంచ్లకు జాయింట్ చెక్ పవర్ అందించేందుకు అధికారులు స్పెసిమెన్ (సంతకాలు) తీసుకొని ఎంపీడీవోకు, బ్యాంకుకు, ఎస్టీవోలకు అందించడంతో ఆర్థిక లావాదేవీలపై అజమాయిషీ పొందుతారు.

**ప్రమాణం చేసిన రోజునుంచే లెక్క..**

గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాతే అధికారికంగా పదవుల్లో ఉంటారు. ఆ రోజు నుంచే కొలువుదీరిన పాలకవర్గాల పదవీ కాలం లెక్కలోకి వస్తుంది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పాలక వర్గాలకు అధికారాలు బదిలీ అవుతాయి. ప్రమాణ స్వీకారోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం.

## చింతలవీధిలో రగ్గుల పంపిణీ

**చలి తీవ్రత నుంచి పేదలకు ఊరట కల్పించిన సురేష్ కుమార్**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :**రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పేదలు, వృద్ధులు చలి భారినుంచి రక్షించుకునేలా రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ మానవతా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాడేరు మండలం చింతలవీధి పంచాయతీ, చింతలవీధి గ్రామంలో ఆదివారం ఆయన మూడవ విడతగా 30 మంది పేదలు, వృద్ధులకు రగ్గులు పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో గతంలో ప్రమాదాలకు గురైనవారు, అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ, "చలి కాలంలో వృద్ధులు, బలహీన వర్గాలు ఎక్కువగా ఇబ్బందులు పడే అవకాశం ఉంది. అందుకే వీలైనంత వరకు వేడినీళ్లు తాగాలి, వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలి. చలికి తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి" అని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే తెలుగు యువత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలవీధి యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తిబాబు, గుత్తులపుట్టు యూనిట్ ఇంచార్జ్ కొంతెలి వెంకట ప్రసాద్, వంతల రమేష్, సీదరి భీముడు, వంతల పద్మ, కిల్లో శ్రీను, బురిడీ సుబ్బారావు, కిముడు బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు. చలికాలంలో పేదలకు ఊరట కల్పించిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు హర్షాతిరేకాలతో అభినందించారు.

## 0.5 సంవత్సర పిల్లలందరికీ పల్స్ పోలియో కార్యక్రమం



.సామాన్యుడు అస్త్రందేవీపట్నశీ: ఇందుకూరు పంచాయతీ యం. రావిలంక గ్రామంలో 0.5 సంవత్సర పిల్లలందరికీ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ వార్డ్ మెంబర్ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి సిహెచ్ శివరామకృష్ణ. మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చవళం ఉమాదేవి ఆశ వర్కర్ పి. బుల్లియమ్మ. అంగన్వాడి టీచర్ ఫోడుగు రామలక్ష్మి ఆశ వర్కరు కే.వెంకలక్ష్మి పొడుగు వీర వెంకట రమణ రంప రాజు చవళం రఘుపతి ... పిల్లల తల్లులు పాల్గొన్నారు

## గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి


**నార్నూర్ :** గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పేందోర్ దాదిరావు అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం హీరాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాదిగూడ మాజీ వైస్ ఎంపీపీ మర్సివానే యోగేష్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పేందోర్ సంతోష్, సర్పంచ్ రాథోడ్ కళ్యాణి, మేస్రం రాజు పటేల్, ఉప సర్పంచ్ మేస్రం దేవ్ రావ్, యూత్ అధ్యక్షుడు యాదవ్ రావ్,వాచ్మెన్ తదితరులున్నారు.ద

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**కారేపల్లి :** మారుతున్న సామాజిక, అనారోగ్య కారణాల వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి సారించాలని విశ్రాంత సీహెచ్వో రాజకుమారి అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పేరుపల్లి గ్రామంలో వారం రోజుల పాటు ఏర్పాటుచేసిన శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ పూర్వ కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు అనేక విధానాలను పాటించే వారన్నారు. ప్రతి ఆచారం వెనుక ఆరోగ్యదాయక క్రియ దాగి ఉండేదని , తాత, ముత్తాతల నుంచి వస్తున్న సంప్రదాయ పద్ధతులు క్రమ క్రమంగా కనుమరుగవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న ఆహారపు అలవాట్లు ,శారీరక శ్రమ లేకపోవడం, పని ఒత్తిడి వెరసి చిన్న వయసులోనే రోగాల బారిన పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వెల్లడించారు. మూడు పదుల వయసులోనే మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు చుట్టుముట్టడంతో గుండె, కిడ్నీ, లివర్, కంటి సంబంధిత వ్యాధులు వస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి పౌష్టికాహారంపై సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది రక్త హీనతబారిన పడుతున్నారన్నారు. 16-25 ఏళ్లలోపు యువతులు ఎక్కువగా జంక్ఫుడ్, ఫాస్ట్ ఫుడ్ను మితిమీరి ఇష్టంగా తింటూ ఆకు కూరలు, పండ్లను విస్మరిస్తున్నారని ఆరోపించారు. డైటింగ్ చేయక పోవడం, త్వరగా గర్భం దాల్చడం, ప్రసవం అయిన తర్వాత బిడ్డకు నడుమ గ్యాప్ లేకపోవడంతో యువతులు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్. విజయ కుమారి, ప్రోగ్రాం ఆఫీసర్ సుధారాణి, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులంటే ఉప్పనుకున్నావా, కాదు నిప్పు : రేవంత్ వ్యాఖ్యలపై కూనంనేని స్పందన

**ఇల్లెందు :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కమ్యూనిస్టులను ఉప్పుతో పోల్చడం సరికాదని కమ్యూనిస్టులు అంటే నిప్పు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఇల్లెందు పట్టణం జెకె కాలనీ సెంటర్లో సీపీఐ సీనియర్ నాయకులు ఏపూరి బ్రహ్మం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభ, స్తూప ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. ఇల్లందు ప్రాంతంలో ఏపూరి బ్రహ్మం సీపీఐ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. దేశంలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ సిద్ధాంతాలు గురించి వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి కమ్యూనిస్టులంటే ప్రస్తుతం ఉప్పులా ఉన్నారని ఉప్పు తక్కువగా ఉంటే కూర టేస్ట్ ఉండనట్లని, కమ్యూనిస్టుల గురించి మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల తరపున కమ్యూనిస్టులు పోరాడుతున్నారని అన్నారు. దేశానికి స్వతంత్రం రాక ముందు నుంచి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు. దేశంలో అనేక పార్టీలు వస్తున్నాయి.



# చలికాలంలో కొన్ని తినొద్దంటున్న న్యూట్రిషనిస్ట్

శీతాకాలంలో ప్రజల ఆహారపు అలవాట్లు మారతాయి. శరీరాన్ని వెచ్చగా ఉంచడం కోసం చాలా మంది వేడి వేడిగా తింటుంటారు. ఇందులో వేడి వేడి బజ్జీలు, పకోడీలు, సూపులు ఉంటాయి. అంతేకాకుండా అమ్మమ్మల కాలం నుంచి ఫేమస్ అయిన డ్రై ఫ్రూట్ లడ్డూలు, క్యారెట్ హల్వా, ఉసిరి మిఠాయి వంటివి కూడా చలికాలంలో తింటుంటారు. ఇక, వేడి వేడి పరాఠాలు, నెయ్యితో వేయించిన కూరగాయలు వంటివి కూడా తింటుంటారు. ఇక, బంగాళదుంపులు, చిలగడదుంపల్ని ఉడకబెట్టుకుని తింటారు. అయితే, వీటిలో చాలా వరకు మన ఆరోగ్యానికి హాని చేసేవే ఉన్నాయి. అంతేకాకుండా వీటిని తినడం వల్ల బరువు కూడా పెరిగే ప్రమాదం ఉంది. అయితే, కొన్ని ఆహార పదార్థాల్ని ఆరోగ్యకరమైనవి భావించి చలికాలంలో ఎక్కువగా తింటుంటారు. అయితే, ఇవి ఆరోగ్యానికి హాని చేస్తాయంటున్నారు. పుణేకు చెందిన న్యూట్రిషనిస్ట్ అమిత గాద్రే. అలాంటి ఫుడ్స్ లిస్ట్‌ను కూడా తన ఇన్‌స్టా ఖాతాలో అందించారు. చలికాలంలో ఉసిరి కాయలు ఎక్కువగా లభిస్తాయి. ఉసిరి కాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తి పెంచడంలో సాయపడుతంది. అందుకే ఉసిరి ఆరోగ్యానికి మంచిదని అమిత చెబుతుంది. అయితే, ఉసిరి మిఠాయి ఆరోగ్యానికి మంచిది కాదంటున్నారు అమిత. ఎందుకంటే ఇందులో చక్కెర పుష్కలంగా ఉంటుంది. ఆమ్లా క్యాండీ తినే బదులు.. తాజా ఉసిరిని తీసుకోమని సలహా ఇస్తున్నారు. ఉసిరిని తురుముకుని చట్నీ, గంజి, కూరల్లో వాడుకోమని ఆమె సూచిస్తున్నారు. చలికాలంలో చాలా మంది ఆరోగ్యానికి మంచిదన చ్యవన్‌ప్రెష్ తింటుంటారు. అంతేకాకుండా పిల్లలకు కూడా తినిపిస్తారు. అయితే, చ్యవన్‌ప్రెష్‌లో కూడా ఎక్కువ చక్కెర ఉంటుదని అమిత హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా అనేక అధ్యయనాలు చ్యవన్‌ప్రెష్‌లో భారీ లోహాల ఉనికిని వెల్లడించాయి. అందుకే ఇది పిల్లలకు మంచిది కాదు. దీన్ని చలికాలంలో ఎట్టి పరిస్థితుల్లో తినొద్దని అమిత సూచిస్తున్నారు. దీనికి బదులు తాజా కూరగాయలతో చేసిన సూప్ తాగమంటున్నారు అమిత. డ్రై ఫ్రూట్స్‌తో చేసిన లడ్డూల్ని చలికాలంలో ఎక్కువగా తింటారు. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. అయితే, వీటిలో కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదహరణకు ఒక డ్రై ఫ్రూట్ లడ్డూలో దాదాపు 200 కేలరీలు ఉంటాయని అమిత వివరిస్తున్నారు. బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ తగ్గించుకోవాలని ప్రయత్నిస్తున్నవారు.. ఈ లడ్డూల్ని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదని సలహా ఇస్తున్నారు. వీటికి బదులు గుప్పెడు గింజలు, డ్రై ఫ్రూట్స్ తినమని సలహా ఇస్తున్నారు. చలికాలంలో చాలా మంది ఉదయం నిద్ర లేవగానే ఒక టీ స్పూన్ నెయ్యి తింటారు. ఇది ఆరోగ్యానికి చాలా మంచిదని భావిస్తారు.

# పిల్లల చేత గుడ్లు ఏ వయసు నుంచి తినిపించాలి



గుడ్డు మంచి పోషకాహారం. ఎన్నో పోషకాలతో నిండి ఉన్న ఈ గుడ్డుని పిల్లలకి పెట్టడం మంచిదే. కానీ, ఎప్పట్నుంచీ ఏ వయసున్న వారి నుంచి పిల్లలకి గుడ్డు పెట్టాలనే సందేహం ప్రతీ ఒక్క తల్లికి వచ్చే ఉంటుంది. ఇంట్లో పెద్దవారు ఉంటే వారికి తోచిన సలహా వారు ఇస్తారు. అయితే, అసలు నిజాలు ఏంటో డాక్టర్‌ని అడిగి తెలుసుకుని ఆ తర్వాత గుడ్డు తినిపిస్తే మంచిది. దీని గురించి డాక్టర్ గౌతమ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో షేర్ చేశారు. అందులో పిల్లలకి గుడ్డు తినిపించే విషయంలో పేరెంట్స్ చేసే మిస్టేక్స్ గురించి చెబుతున్నారు. ఆ మిస్టేక్స్ ఏంటో ముందుగా తెలుసుకోండి. చాలా మంది పేరెంట్స్ చేసే తప్పు ఏంటంటే గుడ్డు మంచిదే అయినప్పటికీ పిల్లలకి ఎప్పుడు తినిపించాలో తెలియక పెద్దగా అయ్యాక తినిపిస్తుంటారు. కానీ, ఎదిగే పిల్లలకి ముందునుంచే తినిపించాలి. 6 నెలల తర్వాత నుంచే ఎగ్ ఎల్లో తినిపించాలి. 8 నెలల తర్వాత నుంచి ఎగ్ వైట్ తినిపించొచ్చు అని డాక్టర్ చెబుతున్నారు. కొంతమంది అపోహ ఏంటంటే ఎగ్ ఎల్లో బ్యాడ్ ఫ్యాట్ అని పిల్లలకి తినిపించరు. కానీ, ఎగ్ ఎల్లో బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి చాలా అవసరం. ఇది పిల్లలకి తినిపించడం అతి ముఖ్యం. పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌లో ఎగ్ చాలా ముఖ్యం. ఎగ్ ఎల్లోలో గుడ్ ఫ్యాట్ ఉంటుంది. కోలీన్ ఉంటుంది. ఇది పిల్లల్లో మెమరీ పవర్ డెవలప్ అవ్వడానికి చాలా అవసరం. కాబట్టి, ఎగ్ ఎల్లో ఇవ్వాల్సిందే. కొంతమంది పేరెంట్స్ పిల్లలకి ఎగ్ మంచిదని ఉడికించి మాత్రమే తినాలని, వారు చెప్పినట్టుగానే తినాలని అంటారు. కానీ, అలా చేయొద్దు. ఎప్పుడైనా సరే పిల్లలు గుడ్డుని ఎలా తినాలని ఇష్టపడతారో అలానే ఇవ్వండి. ఉడికించి తినాలనుకుంటే అలానే ఇవ్వండి. బుర్జీ, ఆమ్లెట్, ఎగ్ దోశ వేసి ఇలా వారికి నచ్చే విధంగా చేసి తినిపించొచ్చు. కొంతమందికి కొన్ని అపోహలు ఉంటాయి. పౌల్ట్రీ ఎగ్స్ మంచివని, కంట్రీ ఎగ్స్ మంచివని ఎవరికి వారికి బిన్నాభిప్రాయాలు ఉంటాయి. వీటిలో ఏది మంచిదైనా సరే ఎక్కువగా ఉడికించి తినిపించడం మంచిది. ఏ ఎగ్ అయినా అదే పోషకాలు ఉంటాయని గుర్తుపెట్టుకోండి. కొంతమంది పిల్లలకి ఎగ్స్ పడవు. అలాంటప్పుడు వారికి గుడ్లు తినిపించినప్పుడు కొన్ని సమస్యలొస్తాయి. వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. రాషెస్, దురదలు, వాంతులు వంటివి ఉంటే వెంటనే పిల్లల డాక్టర్‌ని కలవడం మంచిది. లేదంటే చాలా సమస్యలొస్తాయి.

# వింత పెళ్లి ఆచారాలు.. తంటాలు



పెళ్ళికి సంబంధించిన ఆచారాలూ సంప్రదాయాలూ అన్ని చోట్లా వున్నాయి. వాటిలో కొన్ని చాలా సరదాగా ఉంటే, మరికొన్ని వధూవరులకు నిజంగానే ఇబ్బందులు కలిగించేలా ఉంటాయి. శారీరక కష్టం, మానసిక ఒత్తిడి లేదా వింతైన సవాళ్లతో కూడిన కొన్ని వివాహ ఆచారాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో కొన్ని... 1. 'చోరీ' : బూట్ల దొంగతనం ఉత్తర భారతదేశంలో ఇది మనందరికీ తెలిసిందే. కానీ విదేశీయులకు ఇది పెద్ద 'ట్రబుల్' లా అనిపిస్తుంది. పెళ్ళి పీటల మీద వరుడు కూర్చున్నప్పుడు వధువు తరపు చెల్లెళ్లు వరుడి బూట్లను దొంగిలిస్తారు. ఆ బూట్లు తిరిగి కావాలంటే వరుడు వారికి అడిగినంత డబ్బు ఇచ్చుకోవాలి. కొన్నిసార్లు ఈ బేరసారాలు గంటల తరబడి సాగి, గొడవలకు కూడా దారితీస్తుంటాయి.

2. వధువు కిడ్నాప్: దీనిని 'అలా కచ్చు' అంటారు. ఇక్కడ అబ్బాయి తనకు నచ్చిన అమ్మాయిని తన స్నేహితులతో కలిసి బలవంతంగా కిడ్నాప్ చేస్తాడు. ఆమెను ఇంటికి తీసుకెళ్ళి, పెళ్ళికి ఒప్పించే వరకు అక్కడే ఉంచుతారు. ఇది ఒక నేరమైనప్పటికీ, అక్కడ ఒక సంప్రదాయంగా ఇప్పటికీ కొనసాగుతోంది. ఇది వధువుకు నిజంగానే పెద్ద ట్రబుల్.

3. నోరు విప్పకూడదు : బాలిలో జరిగే కొన్ని సాంప్రదాయ వివాహాల్లో వధూవరులు పెళ్ళి వేడుక ముగిసే వరకు చాలా తక్కువగా మాట్లాడాలి లేదా అసలు మాట్లాడకూడదు. అంతేకాదు, పెళ్ళికి ముందు వధూవరుల పళ్లను కొంచెం ఫైల్ చేస్తారు. పళ్ళను సమానం చేయడం వల్ల వారిలోని కోపం, అసూయ వంటి చెడు గుణాలు పోతాయని వారి నమ్మకం. ఆ నొప్పిని భరించడం ఒక పెద్ద సవాలే.

**4. చెమటోడ్చాల్సిందే:** కొన్ని స్విస్ సంప్రదాయాల్లో పెళ్ళికి ముందు వధువును ఆమె స్నేహితులు నల్లటి పదార్థాలతో ముంచెత్తడమే కాకుండా, పెళ్ళి రోజున వరుడు ఒక చెక్క మొద్దును గొడ్డలితో సగానికి నరకాలి. వధువు ఆ మొద్దు కదలకుండా పట్టుకోవాలి. అతిథులందరి ముందు ఆ కష్టమైన పనిని త్వరగా పూర్తి చేయకపోతే వరుడిని ఎగతాళి చేస్తారు.

5. నవ్వకూడదు: మనం పెళ్ళిలో నవ్వుతూ ఫోటోలు దిగుతాం. కానీ కాంగోలోని కొన్ని ప్రాంతాల్లో వధూవరులు పెళ్ళి వేడుక మొత్తం నవ్వకూడదు. వారు సీరియస్‌గా ఉంటేనే ఈ పెళ్ళిని వారు సీరియస్‌గా తీసుకుంటున్నారని అర్థం. ఒకవేళ నవ్వితే వారికి పెళ్ళి ఇష్టం లేదని లేదా క్రమశిక్షణ లేదని భావిస్తారు. నవ్వు ఆపుకోవడం అక్కడ పెద్ద ట్రబుల్!

6. వంటల పరీక్ష : జపాన్‌లోని కొన్ని పాత ఆచారాల ప్రకారం, వధువు పెళ్ళి రోజున తెల్లటి మేకప్ వేసుకోవడమే కాకుండా, తలపై ఒక పెద్ద టోపీ ధరించాలి. ఇది ఆమెలోని 'అసూయ కొమ్ములు' కనబడకుండా ఉండటానికట. అంటే పెళ్ళి తర్వాత ఆమె అత్తమామలతో, భర్తతో చాలా అణకువగా ఉండాలని సూచించే ఒక రకమైన మానసిక ఒత్తిడి.

7. వెక్కిరింతల పాటలు: ఉత్తర భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో 'గాలి' పాడే ఆచారం ఉంది. వధువు తరపు మహిళలు వరుడిని, అతని తండ్రిని, బంధువులను ఉద్దేశించి బూతులు లేదా వెక్కిరింతలతో కూడిన పాటలు పాడతారు. వరుడి తరపు వారు వీటిని భరిస్తూ నవ్వుతూ ఉండాలి తప్ప కోప్పడకూడదు. ఈ ఆచారాలన్నీ చూస్తుంటే పెళ్ళి అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయికే కాదు, వారి ఓపికకు పెట్టే పరీక్ష అనిపిస్తుంది.

# జొన్న రొట్టెలు అస్సలు తినకూడదు!



జొన్న రొట్టె ఆరోగ్యానికి మంచిదని చాలా మంది భావిస్తుంటారు. ఫైబర్, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నప్పటికీ, జీర్ణ సమస్యలు, మధుమేహం, గుండెల్లో మంట, మలబద్ధకం లేదా బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారు దీనిని తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. ఇది వారి ఆరోగ్య సమస్యలను తీవ్రతరం చేసే అవకాశం ఉంది. ఈ రోజుల్లో జొన్న రొట్టె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని చాలా మంది నమ్ముతారు. గోధుమ రొట్టె కంటే దీన్నే ఇష్టపడుతుంటారు. ముఖ్యంగా చలికాలంలో దీనిని తినడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని చెబుతుంటారు. జొన్న రొట్టెలో ఫైబర్, విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది అనేక వ్యాధులు దరికి చేరకుండా చేస్తాయని భావిస్తారు. అయితే, కొంతమంది మాత్రం జొన్న రొట్టెను పూర్తిగా నివారించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలతో బాధపడేవారు, అంటే కడుపునొప్పి, అసిడిటీ, గ్యాస్, పేగు సిండ్రోమ్ వంటివి ఉన్నవారు దీనిని తినడం వల్ల వారి సమస్యలు తీవ్రతరం కావచ్చు. మధుమేహంతో బాధపడేవారు కూడా జొన్న రొట్టెను మితంగా తీసుకోవాలి. ఇందులో అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉండటం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు వేగంగా పెరిగే అవకాశం ఉంది. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే దీనిని తినడం మంచిది. అదేవిధంగా, గుండెల్లో మంట, మలబద్ధకం సమస్యలు ఉన్నవారు, బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారు కూడా జొన్న రొట్టెను తమ ఆహారంలో చేర్చుకోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం అయినప్పటికీ, కొన్ని పరిస్థితులలో ఇది హానికరం కావచ్చని అంటున్నారు. అలాగే ఏ ఆహారమైనా శరీరానికి మితంగా తింటే ఏ అనారోగ్య సమస్యలు తలెత్తవని.. అధికంగా తీసుకోవడం వల్ల లేనిపోని అనారోగ్య సమస్యలు వస్తాయని.. అందుకే తినే ఫుడ్ ఏదైనా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీ డైట్‌లోకి ఏదైనా ఆహారాన్ని జత చేస్తే కచ్చితంగా వైద్యున్ని ముందుగా సంప్రదించాలన్నారు.

# టమాటా తీసుకుంటే కిడ్నీల్లో రాళ్ళా!



ఇటీవలి కాలంలో కిడ్నీలో రాళ్ల సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యువత కిడ్నీ రాళ్ల సమస్యతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో చాలా మందికి అసలు కిడ్నీల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయనే దానిపై సందేహాలు ఉన్నాయి. ఇటీవలి కాలంలో కిడ్నీలో రాళ్ల సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యువత కిడ్నీ రాళ్ల సమస్యతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో చాలా మందికి అసలు కిడ్నీల్లో రాళ్లు ఎందుకు ఏర్పడతాయనే దానిపై సందేహాలు ఉన్నాయి. ఈ క్రమంలో కొందరు టమాటా తిరడం వల్ల కిడ్నీల్లో రాళ్లు ఏర్పడతాయని భావిస్తుంటారు. దీంతో టమోటాలు తినకుండా ఉంటారు. రోజూ ఆహారంలో భాగంగా టమోటాలను తినడం వల్ల లేదా ఆహారంలో ఏదో ఒక విధంగా ఉపయోగించడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయనేది వీరి నమ్మకం. కాబట్టి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడతాయేమోనన్న భయంతో టమోటాలు తినడం మానేస్తుంటారు.

